WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 11 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 102
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే
మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్10( సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల

మిగతా 2 లో..



## బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి

హైదరాబాద్,ఏప్రిల్10( సాక్ష్యం): బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే

మిగతా 2 లో..

# దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే..

## యంగ్ ఇండియా నా బ్రాండ్

- ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్
- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన



మహాత్మా గాంధీ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో స్థాపించామని సీఎం రేవంత్ చెప్పారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే తయారవుతుందని అభిప్రాయపడ్డారు. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్‌ను ప్రభుత్వ బ్రాండ్‌లుగా తీసుకున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా నియమించామని తెలిపారు. ఈ యూనివర్సిటీకి చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని, యంగ్ ఇండియా అకాడమీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టుతున్నట్టు తెలిపారు.

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా

మిగతా 2 లో..

ముంబయిలో 2008లో జరిగిన ఉగ్రదాడి నిందితుడు తహవూర్ రాణా ఎట్టకేలకు భారత్‌కు చేరుకున్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత భారత్ చేతికి చిక్కాడు. అయితే, ఆ దాడికి కీలక సూత్రధారుల్లో ఒకడిగా భావిస్తున్న తహవూర్ హుస్సేన్ రాణాను పలు కేసుల్లో భాగంగా అమెరికా గతంలోనే అరెస్టు చేసింది. కాగా, ముంబయి దాడి కేసులో విచారణకు అతడిని భారత్‌కు తీసువచ్చేందుకు దాదాపు 14ఏళ్ల సమయం పట్టింది. తనను భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు వేశాడు. ఈ సమయంలోనే శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీం కోరు ను ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో రాణాను భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు ముందు రోజు (ఫిబ్రవరి 11న) ఇదే అంశంపై మాట్లాడిన విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రాణాను భారత్‌కు అప్పగించే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆరోగ్య కారణాలను చూపుతూ అప్పగింతను నిలిపివేయాలని జిల్లా కోర్టులు సహా సుప్రీంను ఆశ్రయించినప్పటికీ అవి తిరస్కరణకు గురికావడంతో చివరకు భారత్‌కు చేరుకున్నాడు.

# భారత్‌కు తహవూర్ రాణా

- రాణా అప్పగింత భారత్ దౌత్య విజయం
- అమెరికా కోర్టుల్లో మూసుకుపోయిన దారులు
- ఎట్టకేలకు భారత్‌కు అప్పగించిన అమెరికా
- తహవూర్ రాణా ఆటకట్టించిన ఆనాటి ఎఫ్‌బీఐ
- నేడు ఎన్ఐఎ చీఫ్‌గా విచారణకు సిద్ధం
- తహవూర్ రాణా పాక్ జాతీయుడు కాదు
- అతను కెనడా పౌరస్తవం కలిగి ఉన్నాడు
- పాకిస్థాన్ తప్పించుకునే యత్నం



ముంబై,ఏప్రిల్10(సాక్ష్యం): ముంబయిలో 16 ఏళ్ల క్రితం జరిగిన ఉగ్రదాడిలో 10 మంది ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. ఆ దాడికి కీలక సూత్రధారుల్లో ఒకడిగా భావిస్తున్న తహవ్వుర్ హుస్సేన్ రాణాను పలు కేసుల్లో అమెరికా గతంలోనే అరెస్టు చేసింది. అయితే, ముంబయి దాడి కేసులో విచారించేందుకు గాను అతడిని భారత్‌కు తీసువచ్చేందుకు దాదాపు 14ఏళ్లు పట్టింది. దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రాణా చిన్ననాటి స్నేహితుడు. హెడ్లీ తండ్రి పాక్ దౌత్యవేత్త కాగా తల్లి అమెరికా దేశస్థురాలు. బాల్యంలో పాకిస్థాన్‌లో గడిపిన హెడ్లీ, రాణా చదివిన సైనిక పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం అమెరికా వెళ్లినప్పటికీ పాక్ ఉగ్రసంస్థతో హెడ్లీ సంబంధాలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే బిజినెస్ కన్సల్టెంట్‌గా భారత్‌లో పలుమార్లు

మిగతా 2 లో..



# కానిస్టేబుల్ పోస్టులకు ఎట్టకేలకు మోక్షం

- నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయండి
- అత్యున్నత ధర్మాసనం కీలక తీర్పు
- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత ధర్మాసనం రాష్ట్ర హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తీర్పులు వెలువరించింది. ఈ మేరకు బుధవారం విచారణ జరపగా జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి ప్రతిపాదించి రెండు నెలల్లోపు మొత్తం నియామక ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డును ఆదేశించింది. అలాగే ఇప్పటికే పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు మొత్తం 15,644 కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి సంబంధించి రెండేళ్ల క్రితం అంటే 2023 ఏప్రిల్ 30న రాత పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో 12 ప్రశ్నలు

మిగతా 10 లో..

## పల్లెలకు సాంకేతికత..

తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్
ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధర్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు

మిగతా 2 లో..



## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన

# కేంద్ర కమిటీ

ప్రభుత్వ అధికారులతో సాధికారిక కమిటీ భేటీ
నివేదిక సమర్పించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల

మిగతా 2 లో..

## చెట్లను నరికివేస్తే చర్యలేవీ?

- జింకలు చనిపోయినా పట్టించుకోరా?!
- కంచె గచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం
- మీడియా సమావేశంలో హరీష్‌రావు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో..

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

- పలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్..
- పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం
- తెలంగాణకు ఐఎండీ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా

మిగతా 10 లో..



# సంపాదకీయం

## కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్ధంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్ధికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

## చెట్లను నరికివేస్తే చర్యలేవీ?

మొదటిపేజీ తరువాయి..

నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది



చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు.



# దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే..

మొదటిపేజీ తరువాయి..

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం.

దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం..

25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు తహవుర్ రాణా

మొదటిపేజీ తరువాయి..

పర్యటించాడు. ఇతడికి తన ఇమిగ్రేషన్ సంస్థ తరఫున తహవ్వుర్ సాయం చేసినట్లు- సమాచారం. ముంబయి దాడులు జరిగిన ఏడాది అనంతరం 2009 అక్టోబరులో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ చేతికి రాణా చిక్కాడు. లష్కర్-ఏ-తొయిబా తోపాటు, డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నాడనే అభియోగాలపై షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్‌ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధంలో ఉంచారు. ఉగ్రదాడికి సంబంధించి ముంబయి పోలీసులు 2009లో వేసిన తొలి ఛార్జిషీటులో రాణా పేరు లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఏ 2011లో వేసిన ఛార్జిషీట్‌లో మాత్రం తొలిసారి అతడి పేరును పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కుట్రదారుల్లో రాణాను ఒకడిగా తెలిపిన ఎన్‌ఐఏ దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రవాణా పరంగా, ఆర్థికంగా ఎలా సాయం చేశాడనే వివరాలను స్పష్టంగా వెల్లడించింది. రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత్.. అతడిని అప్పగించాలని కోరుతూ అమెరికా ప్రభుత్వానికి 2019లో లేఖ రాసింది. అనంతరం అతడి అరెస్టు వారెంటును కోరుతూ 2020లో అభ్యర్థించగా కాలిఫోర్నియా కోర్టు అందుకు అనుమతించింది. అయితే, ఇప్పటికే ఒకేవిధమైన ఆరోపణలపై రెండుసార్లు ఎలా విచారిస్తారంటూ రాణా తరఫు న్యాయవాదులు వాదించారు. అయినప్పటికీ వారి వాదనను కోర్టు తోసిపుచ్చింది. అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ కూడా భారత్‌కు రాణాను అప్పగించేందుకు అంగీకరించారు.

భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఈ క్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు.. అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది. మోదీ అమెరికా పర్యటనకు ముందు రోజు ఫిబ్రవరి 11న ఇదే అంశంపై మాట్లాడిన విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. రాణాను భారత్‌కు అప్పగించే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆరోగ్య కారణాలను చూపుతూ అప్పగింతను నిలిపివేయాలని జిల్లా కోర్టులు సహా సుప్రీంను ఆశ్రయించినప్పటికీ అవి తిరస్కరణకు గురికావడంతో భారత్ విమానం ఎక్కడం అనివార్యమైంది. అయితే దీని వెనుక తన వాదనను బలంగా వినిపించి రాణాను అప్పగించేందుకు అమెరికా కోర్టును ఒప్పించడంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు రాణాను ఇండియాకు తీసుకురావడంతో ఆయనను మొదటిసారిగా ఇంటరాగేట్ చేయనున్న పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారి కూడా ఆయనే. ముంబై దాడుల సమయంలో కసబ్‌తో మొదటిగా తలపడింది కూడా ఆయనే కావడం విశేషం. అప్పట్లో ముంబై సెంట్రల్ ప్రాంతం అడిషనల్ పోలీసు కమిషనర్‌గా ఉన్న ఆయన...ఇప్పుడు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చీఫ్‌గా ఉన్నారు. ఆయనే సదానంద్ దాతే. 2008లో ముంబై సెంట్రల్ అదనపు పోలీసు కమిషనర్‌గా ఉన్న సదానంద్ దాతే వెంటనే అప్రమత్తమయ్యారు. ఇద్దరు ఉగ్రవాదులు ఆసుపత్రిలోకి చొరబడ్డారనే సమాచారం అందింది. అది మహిళలు, చిన్నారుల చికిత్సా కేంద్రం కావడంతో ఉగ్రవాదులు వారిని బందీలుగా పట్టుకుని ఉండొచ్చని గ్రహించిన దాతే వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ ఇద్దరు ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్ అని ఆ తర్వాత నిర్ధారణ అయింది. ఆసుపత్రి పైకప్పు నుంచి ఉగ్రవాదులు విచాక్షణారహితంగా కాల్పులకు దిగారు. దాతే ఎదురుకాల్పులు జరిపినప్పటికీ టార్గెట్ దూరంగా ఉడటం, పైనుంచి కాల్పులు కావడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. కసబ్ పైనుంచి విసిరిన గ్రెనేడ్ దాతేకి సరిగ్గా మూడడుగుల దూరంలో పడింది. దాతే టీమ్‌లోని సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ మోరే అక్కడికక్కడే మృతి చెందగా, దాతే, మరో ముగ్గురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ చికిత్సకు నిరాకరించిన దాతే ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ కొనసాగించారు. సరిగ్గా 40 నిమిషాల తర్వాత.. ఆసుపత్రిలోని ఆరవ అంతస్తు వరకూ దాతే చేరుకున్నారు. రూఫ్‌టాప్ చేరడానికి దారితీసే మెట్ల దగ్గర నుంచి ఉగ్రవాదులపై కాల్పులు జరిపారు. దీంతో ఉగ్రవాదులు మరో గ్రెనేడ్ విసిరారు. అది ఆయనకు సమిపంలోనే పేలడంతో కాళ్లు, ముఖానికీ తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. ఇదే అదనుగా భావించిన ఉగ్రవాదులు అక్కడి నుంచి పరారయ్యారు. దాతే సాహసానికి మారుపేరుగా డిపార్ట్‌మెంట్‌లో పేరు తెచ్చుకుని అంచెలంచెలుగా ఎన్‌ఐఏ చీఫ్ స్థాయికి ఎదిగారు. 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన ఒక గౌరవప్రదమైన కుటుంబంలో జన్మించారు. తొలినాళ్లలో పేపర్ బాయ్‌గా పనిచేయగా, ఆయన తల్లి పనిమనిషిగా పనిచేశారు. ఆ తర్వాత క్రమంలో ముంబై పోలీసు శాఖలో, సీబీఐలో, మహారాష్ట్ర ఏటీఎస్‌లో దాతే కీలక సేవలు అందించారు. ముంబై దాడుల సమయంలో ఆయన చూపించిన తెగువ, సాహసానికి గాను ధైర్యసాహసాలకు ఇచ్చే ప్రెసిడెంట్ గాలంటరీ మెడల్ అందుకున్నారు. ఏడాది క్రితమే ఎన్‌ఐఏ డైరెక్టర్ జనరల్‌గా దాతే నియమితులయ్యారు. 17 ఏళ్ల క్రితం మృత్యువు అంచులవరకు వెళ్లిన ముంబై దాడుల కేసులో ప్రమేయం ఉన్న రాణాను ఇప్పుడు ప్రశ్నించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే, ఈ వ్యవహారానికి పాకిస్తాన్ దూరంగా ఉంది. కెనడాకు వెళ్లిన తర్వాత తన పౌరసత్వాన్ని పునరుద్ధరించు కోవడానికి రాణా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని, అంటే కెనడాకు వలస వెళ్లిన వారికి పాకిస్తాన్ ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని, రాణా కెనెడియన్ జాతీయుడిని స్పష్టంగా ఉందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ చెప్పినట్లు- పాకిస్తాన్ నివేదించింది. తహవూర్ రాణా గత రెండు దశాబ్దాలుగా పాక్ పత్రాలను పునరుద్ధరించలేదని వెల్లడించారు. అయితే, ఉగ్రవాది రానాకి పాకిస్తాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నాయి. ఈ మూడింటి సమన్వయంతోనే ముంబై ఉగ్రదాడులు జరిగాయనేది ఓపెన్ సీక్రెట్. రాణా మరో ఉగ్రవాది పాకిస్తానీ అమెరికన్ డేవిడ్ కోల్మన్ హెడ్లీకి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషించాడని నిఘా సంస్థలు భావిస్తున్నాయి. అంతకుముందు, కోపెన్‌హాగన్‌లోని ఒక వార్తాపత్రికపై దాడి చేయడానికి ప్లాన్ చేయడం, ముంబై దాడులకు కారణమైనందుకు, పాకిస్తాన్‌కి చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాల ఉన్న కారణంగా అక్టోబర్ 2009లో అమెరికా ఎఫ్‌బీఐ రాణాని అరెస్ట్ చేసింది. రెండు ఏళ్ల తర్వాత దోషిగా నిర్ధారించబడ్డాడు.

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన
# కేంద్ర కమిటీ

మొదటిపేజీ తరువాయి..

అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ- ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.



## బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఉంటున్నారు. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పోలీసులకు కోరారు. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. సాయంత్రం షకీల్‌ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు-వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేశాం. ఇప్పడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు. ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## పల్లెలకు సాకేతికత..

మొదటిపేజీ తరువాయి..

గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ÷ఖఆ ప్రభుత్వం ఇ÷ూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.



# శాంటో డొమింగాలో ఘోర ప్రమాదం

- నైట్‌క్లబ్‌లో కూలిన పైకప్పు
- ఘటనలో 184 మంది దుర్మరణం
- మరో 145 మందికి తీవ్ర గాయాలు
- శిథిలాల కింద మరిన్ని మృతదేహాలు
- చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం



శాంటో డొమింగో,ఏప్రిల్10(సాక్ష్యం): డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగోలో నిన్న నైట్ క్లబ్లో పైకప్పు కూలి 184 మంది వరకు చనిపోయారు. ఇందులో మరో 145 మందికి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నైట్ క్లబ్ ప్రమాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే శిథిలాల కింద మరిన్ని మృతదేహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రమాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే బాధితుల కుటుంబాలకు అందించడంలో ఆలస్యం అవుతూ కాస్త గందరగోళం కూడా నెలకొంది. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మారిపోవడంతో సమస్య ఎదురవుతుందని అధికారులు చెబుతున్నారు.మంగళవారం నైట్ క్లబ్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు కూడా చేపట్టారు. ఎమర్జెన్సీ ఆపరేషన్ కూడా ఇంకా కొనసాగుతూ ఉన్నాయి. అయితే ఇప్పటివరకు ఎంతమంది ఈ ప్రమాదంలో చనిపోయారో సరిగ్గా తెలియడం లేదు. లోకల్ మీడియా రిపోర్టు ప్రకారం 500 నుంచి 1000 మంది వరకు ఈ నైట్ క్లబ్కు హాజరైనట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం 12:44 ఈ ప్రమాదం జరిగింది. అయితే ఈ క్లబ్ కెపాసిటీ కేవలం 700 మాత్రమే.. మరి 1000 మంది వరకు ఎలా అనుమతించారో తెలియడం లేదు. ఈ ప్రమాదంలో పాపులర్ సింగర్, ఒక గవర్నర్, ఇద్దరు బేస్‌బాల్ ప్లేయర్స్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వీడియోలో డొమినికన్ సింగర్ రబ్బీ పెరెజ్ స్టేజ్ పైన పెర్ఫార్మ్ చేస్తున్నాడు. ఆ సమయంలోనే రూఫ్ టాప్ విరిగి పడిపోయింది. ఒక్కసారిగా అక్కడ ఉన్న వారంతా ఉరుకులు, పరుగులు తీస్తు కేకలు వేశారు. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు పైకప్పు కూలిన సమయంలో వారంతా భూకంపం వచ్చిందేమో అనుకున్నారట. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. కానీ శిథిలాలు ఎక్కువ స్థాయిలో పేరుకుపోవడంతో కాస్త ఆలస్యం అవుతోంది. అయితే స్టేజ్ షో నిర్వహించిన పెరేజ్ కూతురు జలింకా ప్రకారం ఇంకా ఆయన బతికే ఉన్నారని తెలుస్తోంది. అయితే, ఈ ఘటనలో చనిపోయింది ఎక్కువ మంది రాజకీయ నేతలు, క్రీడాకారులని తెలుస్తోంది. శిథిలాల తొలగింపులో 370 మంది పైగా రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు. శిథిలాలను తొలగించడంలో తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్టీల్ ఉండడంతో ఆలస్యం అవుతుంది. వాటిని కట్ చేస్తూ బతికున్న వారిని ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఇక్కడ డెడ్ బాడీలో కూడా తొలగించే పనిలో ఉన్నారు. క్రేన్ సహాయం కూడా తీసుకున్నారు. ఇక బాధిత కుటుంబ సభ్యులు అంతా అక్కడికి చేరుకున్నారు. తమవారి కోసం వెతుకుతూ ఆ ప్రాంతం అంతా విషాద ఛాయలో అలుముకున్నాయి. ప్రెసిడెంట్ అభినదర్ కూడా ఘటన స్థలాన్ని చేరుకొని ఆరా తీశారు. అయితే ఈ క్లబ్ మాత్రం 50 ఏళ్లకు పైగా నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం ఉదయం వరకు నిర్వహిస్తారు. ఇక్కడ ప్రత్యేక దాన్సులు వంటివి నిర్వహిస్తారు. రిపబ్లిక్ అనేది హైతితో హిస్పానియోలో అనే ఐలాండ్ షేర్ చేసుకుంటుంది. 11 మిలియన్ల టూరిస్టులు 2024లో సందర్శించారు అని టూరిజం అధికారిక మంత్రి తెలిపారు. టూరిజం ద్వారా ఈ దేశం 15% జీడీపీని పొందుతుంది.

గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన వారిజాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించడంతో పాటు- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది. బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ- ఆఫ్ మిస్సోరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు.

# తమ్ముడి దాడిలో అక్క మృతి

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): క్షణికావేశంలో దారుణాలకు ఒడిగడుతున్నారు. ఆస్తుల కోసం కన్నతల్లిదండ్రులు, తోబుట్టువులుపై కూడా దాడులకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువైపోతున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి చోటు నగరంలో చేసుకుంది. హైదరాబాద్ పాతబస్తీ చాదర్ ఘాట్ లో దారుణం వెలుగుచూసింది. అక్క, అన్న పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు ఓ తమ్ముడు. ఈ దాడిలో సోదరుడికి తీవ్ర గాయాలు కాగా అక్క ప్రాణాలు కోల్పోయింది. లక్ష్మిని ఆమె సోదరుడు మదన్ బాబు కత్తితో దాడిచేసి చంపేశాడు. గాయపడిన సోదరుడిని ఆస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దారుణానికి పాల్పడ్డట్టు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.


## బహిరంగ ప్రకటన

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీమతి పి. లలిత గారు,** హైదరాబాద్ జిల్లా, యూసఫ్ గూడలోని, కళ్యాణ్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ లోని ప్లాట్ నెం. 25 పై నిర్మించిన సాయి కృష్ణ రెసిడెన్సీలోని ఫ్లాట్ నెం. 202 (మునిసిపల్ నెం. 8-3-167/కె/25/202) యొక్క విస్తీర్ణం 1289 చదరపు అడుగులు, విక్రయ దస్తావేజు నెం. 6604/2019, తేది: 14-10-2019, రిజిస్టర్ కార్యాలయం బంజారాహిల్స్‌లో రిజిస్టర్ అయిన పత్రం ద్వారా వారికి సంక్రమించినది, ఇట్టి ఆస్తిని వారు క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్ లిమిటెడ్, ఎన్.ఆర్. నగర్ శాఖ నందు కుదవపెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకొని యున్నారు, వారు దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 12-08-2008 తేదీతో కలిగిన గిఫ్ట్ డీడ్ దస్తావేజు, డాక్యుమెంట్ నెం. 3178/2008, **(ఇచ్చిన వారు: శ్రీ నాగబతుల వెంకట రామారావు, తీసుకున్న వారు: శ్రీ నాగబతుల నవీన్ రామారావు గారు),** రిజిస్టర్డ్ ఆఫీస్ బంజారాహిల్స్‌లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్లు యొక్క సర్టిఫైడ్ కాపి ఉన్నది. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియవచ్చినది. కావున ఇట్టి డాక్యుమెంట్ అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించ రాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/వక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్ ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్ లిమిటెడ్**
**ఇంటి నం. 11-13-194/1/4, ప్లాట్ నం. 5,**
**రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ,**
**కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035**
**ఫోన్ నం. 6301426732**



## ఐబిసి, 2016 క్రింద అమ్మకపు నోటీసు

**సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్)**
**CIN -U27100TG2007PLC056809**
లిక్విడేటర్ కార్యాలయం: # 6-3-249/6, "అల్కాజార్ ప్లాజా & టవర్స్", రోడ్ నెం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500 034, ఇమెయిల్ - cirp.sbil@gmail.com

లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన CIN-U27100TG2007PLC056809 కలిగిన మెస్సస్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్) యొక్క ఈ క్రింది ఆస్తులు మరియు ఆస్తులను లిక్విడేటర్ ద్వారా ఇ-వేలం ద్వారా "ఎక్కడ ఉందో అలాగే", ఉన్నది ఉన్నట్లుగా", ఏదయితో ఉందో అది", నో రీకోర్స్ ఆధారంగా క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం అమ్మకానికి ఉంచారు: ఆప్షన్ A లేదా ఆప్షన్ B లేదా ఆప్షన్ C లేదా ఆప్షన్ D
**వేలం తేదీ మరియు సమయం: 07.05.2025 బుధవారం IST ఉ. 11:00 నుండి మ. 01:00 వరకు**

| వివరణ | రిజర్వ్ ధర (రూ.) | ఇఎండి (తిరిగి చెల్లించదగినది) (రూ.) | బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్ (రూ) |
|---|---|---|---|
| **Option A** | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 లోని రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(e) ప్రకారం కంపెనీ అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన | 4,05,00,000 | 40,50,000 | 5,00,000 |
| **Option B** | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 లోని రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(f) ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత వ్యాపారాన్ని అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన | 4,05,00,000 | 40,50,000 | 5,00,000 |
| **Option C** | | | |
| భూమి: నాగర్జుపల్లి గ్రామంలో 9.67 ఎకరాలు (పారిశ్రామిక భూమి) మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా డాక్యుమెంట్ ప్రకారం కానీ ఇప్పుడు అది బాపట్ల జిల్లాలో ఉంది. | 3,42,00,000 | 34,20,000 | 5,00,000 |
| **Option D** | | | |
| భూమి కాకుండా (ఆర్థిక ఆస్తులు మరియు కనిపించని ఆస్తులు) | 63,00,000 | 6,30,000 | 5,00,000 |

1. ఈ-వేలం దిగువ సంతకందారు ద్వారా ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://ibbi.baanknet.com ద్వారా జరుగుతుంది (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).
2. వేలం **'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదయితే ఉందో అది"** "ఎటువంటి రికోర్స్ లేకుండా" ఉంటుంది.
3. ఈఎండీని DD/NEFT/RTGS ద్వారా "సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) పంజాబ్ నేషనల్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచ్, C.A. నం. 5266102100000762 IFSC PUNB0526610" ఖాతాకు చెల్లించాలి.
4. బిడ్‌ను సూచించిన ఫార్మాట్‌లో మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించాలి. బిడ్ ఫారమ్‌ను https://ibbi.baanknet.com వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
5. ఈఎండీ మరియు టెండర్ పత్రాల సమర్పణకు చివరి తేదీ & సమయం 05.05.2025న సాయంత్రం 05:00 గంటలు
6. ఆప్షన్ A కోసం మొదటి వేలం నిర్వహించబడుతుంది: ఆప్షన్ A కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ B కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ఆప్షన్ B కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ C కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, [illegible]
7. [illegible]
8. [illegible] support.baanknet@psballiance.com [illegible] 8291 220 220 [illegible]
9. [illegible]
10. ఆన్‌లైన్ వేలం ముగింపులో అత్యధిక ఆఫర్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను లిక్విడేటర్ ఆమోదానికి లోబడి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు మరియు SCC మరో తొంభై రోజులు పొడిగించిన డిమాండ్ నుండి తొంభై రోజులలోపు బ్యాలెన్స్ సేల్ పరిగణనను అందించమని ఆహ్వానించబడతారు. ముప్పై రోజుల తర్వాత చేసిన చెల్లింపులపై 12% వడ్డీ రేటు ఉంటుంది. కోడ్ మరియు దాని కింద వర్తించే నియమాలు మరియు నిబంధనల ప్రకారం ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తిరస్కరించే హక్కు లిక్విడేటర్‌కు ఉంది.
11. అమ్మకాన్ని నిర్ధారించి, లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన తర్వాత, కొనుగోలుదారు అమ్మకపు ధరలో 25%, EMDతో సహా వెంటనే డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన అమ్మకపు పరిహారాన్ని 75% లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన 90 రోజులలోపు మరియు SCC పొడిగించిన విధంగా చెల్లించాలి. కొనుగోలుదారు సకాలంలో మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, లిక్విడేటర్ ఇప్పటివరకు జమ చేసిన మొత్తాలను జప్తు చేసే హక్కును కలిగి ఉంటారు.
12. ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం www.baanknet.comలో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని చూడండి లేదా support.baanknet@psballiance.comకు వ్రాయండి లేదా టోల్ ఫ్రీ నంబర్ 8291 220 220ని సంప్రదించండి లేదా cirp.sbil@gmail.com ఫోన్ నంబర్ 9959223615 వద్ద లిక్విడేటర్‌కు ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు.
13. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్‌ను సమర్పించాలని అభ్యర్థించారు.
14. ఇ-వేలం యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులను అంగీకరించడానికి, రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు ఉంది.
15. కాగోరు బిడ్డర్లు కోడ్ యొక్క సెక్షన్ 29A కింద వర్తించే మేరకు ఎటువంటి అనర్హతకు గురికావడం లేదని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా తేలితే, డిపాజిట్ చేసిన డబ్బును జప్తు చేస్తామని హామీ ఇవ్వాలి.
16. ఈ-వేలం నోటీసు లేదా ఈ ఇ-వేలం నోటీసుకు సంబంధించిన ప్రాసెస్ డాక్యుమెంట్‌లో ఏవైనా అనుబంధం/స్పష్టతలు & మార్పులు కార్పొరేట్ రుణగ్రహీత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడతాయి (ఎటువంటి బహిరంగ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా మరే ఇతర పద్ధతి చేయబడదు.

సం/- డా. కొండపల్లి వెంకట శ్రీనివాస్
Reg.No.IBBI/IPA-001/IP-POO520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
Emailcirp.sbil@gmail.com

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 10.04.2025



**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (CIN: L65110GJ1993PLC020769)**
**కార్పొరేట్ ఆఫీస్, యాక్సిస్ హౌస్, స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్,** C-2, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వర్లి, ముంబై - 40002 5. ఫోన్: +91 9920085385 www.axisbank.com

**1. ఐస్డ్ డెజర్ట్స్ అండ్ ఫుడ్ పార్లర్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్**
4వ అంతస్తు, బి బ్లాక్, బి వింగ్, హెరిటేజ్ హౌస్, 6, రమాబాయి అంబేద్కర్ రోడ్, పూణే - 411001
**2.ప్రీమియర్ లిక్కర్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్. లిమిటెడ్.**
2-3-577/7/8, 92 సర్ రోనాల్డ్ క్రాస్ రోడ్, సికింద్రాబాద్, AP, తెలంగాణ- 500003.

**డిమాండ్ నోటీసు**
**[సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 (1) తో చదవబడిన సెక్షన్ 13 (2) కింద]**

అయితే 'పోలారిస్ లిక్కర్ ప్రైవేట్ లిమిటెడ్' (ఇకపై "కంపెనీ"గా సూచించబడుతుంది) కొన్ని క్రెడిట్ సౌకర్యాలను పొందడానికి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌ను (ఇకపై **"బ్యాంక్"** గాసూచించబడుతుంది) సంప్రదించింది మరియు తగిన పరిశీలన తర్వాత, బ్యాంకు కాలానుగుణంగా జారీ చేయబడిన వివిధ మంజూరు లేఖలలో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై కొన్ని క్రెడిట్ సౌకర్యాలు మరియు టర్మ్ లోన్ సౌకర్యాలను మంజూరు చేసింది, వీటిని రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు సక్రమంగా అంగీకరించారు. ఆర్థిక సహాయం పొందిన తర్వాత, కంపెనీ ఖాతాను నిర్వహించడంలో మరియు మంజూరు నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ప్రస్తుత ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం, కంపెనీ ఖాతాను 29.10.2024 నుండి అమలులోకి వచ్చేలా నిరర్థక ఆస్తి **[NPA]**గా వర్గీకరించారు. తత్ఫలితంగా, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, 03.03.2025 తేదీన SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, దీనిని స్పీడ్ పోస్ట్ AD పంపడం జరిగింది, పైన పేర్కొన్న హామీదారుల నుండి 28.02.2025 నాటికి చెల్లించాల్సిన మొత్తం **రూ.35,99,81, 460/- (రూపాయలు ముప్పై ఐదు కోట్ల తొంభై తొమ్మిది లక్షల ఎనభై ఒక వేల నాలుగు వందల అరవై)** మరియు ఒప్పంద రేటు ప్రకారం అదనపు వడ్డీని చెల్లించాలని కోరడం జరిగింది. 01.03.2025 తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు, ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు, అలా చేయకపోతే బ్యాంకు ఈ క్రింది షెడ్యూల్‌లో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 (4) మరియు 15 కింద అందుబాటులో ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవచ్చు, రుణగ్రహీత వ్యాపార నిర్వహణను స్వాధీనం చేసుకోవడంతో సహా.
చిరునామాదారులకు ఉద్దేశించిన డిమాండ్ నోటీసు "చిరునామాదారుడు వదిలిపెట్టబడ్డాడు" అనే రిమార్కుతో డెలివరీ చేయకుండా తిరిగి అందినందున, ఈ నోటీసును ప్రచురించేలా మేము బాధ్యత వహిస్తున్నాము.
[illegible]

**షెడ్యూల్**
**హైపోథికేటెడ్ ఆస్తుల వివరాలు** - హైపోథికేషన్ ప్రస్తుత ఆస్తులు, అకౌంట్ అసెట్స్ అండ్ రిసీవెబుల్స్
**స్థిరాస్తుల వివరాలు**
1. ఫ్లాట్ నెం.204 & 205, 2వ అంతస్తు, బెన్‌హర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, 32, నారాయణ్ ధబోల్కర్ రోడ్, మలబార్ హిల్, ముంబై - 400006, మలబార్ హిల్ డివిజన్ యొక్క C.S. నెం.218, ఇది దాదాపు 2000 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియాను కలిగి ఉంది.
2. యూనిట్ నెం.12, హౌస్ నెం.1278/A-12, 3069 చదరపు అడుగుల (285 చదరపు మీటర్లు) (బాల్కనీతో సహా) సూపర్ బిల్ట్-అప్ ఏరియాను కలిగి ఉంది, అలాగే గ్రామ పరిమితుల్లో కాండోలిమ్‌లో ఉన్న ఈ ఆస్తిలో అవిభక్త వాటా మోదురాంచి నోమస్ లేదా సోలిచో వాడో లేదా అనా వాడోగా గుర్తించబడింది. గోవా రాష్ట్రంలోని నార్త్ గోవాలోని బార్దేజ్ జిల్లా, తాలూకా మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, పంచాయితీ కాండోలిమ్, ఈ ఆస్తిని బార్దేజ్ భూమి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పుస్తకం B-9 (కొత్తది) నెం.3406 కింద వివరించబడింది మరియు తాలూకా రెవెన్యూ కార్యాలయంలో నమోదు చేయబడలేదు.


# పవన్ తనయుడు కోలుకుంటున్నాడు

**అంతా మా కులదైవం ఆంజనేయుడి కరుణ**
ఎక్స్ వేదికగా చిరంజీవి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 10(సాక్ష్యం): సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యంపై మెగాస్టార్ చిరంజీవి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. గురువారం సింగపూర్‌లో చిరంజీవి మాట్లాడుతూ.. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు.మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు.మార్క్ శంకర్ కోలుకోవాలని.. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటు-ంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటు-ంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. సింగపూర్‌లో పవన్ కుమారుడు మార్క్ శంకర్ చదువుతోన్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు- చేసుకుందంటూ సమాచారం అందింది. ఈ ప్రమాదంలో అతడికి కి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు పవన్ కళ్యాణ్‌కు సమాచారం అందింది.దీంతో ఆయన సింగపూర్ వెళ్లాలని నిర్ణయించారు. ఆ క్రమంలో పెద్ద సోదరుడు చిరంజీవి దంపతులుతోపాటు- పవన్ కల్యాణ్ సింగపూర్ బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

# పాక్‌లో దాగివున్న ఉగ్రవాదులందరినీ ఏరేయాలి

## కసబ్ మాదిరిగా అందరికీ ఉరేయాల్సిందే

న్యూఢిల్లీ,ఏప్రిల్10(సాక్ష్యం): ముంబయి ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వూర్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి దిల్లీ విమానాశ్రయానికి అతడిని తీసుకొచ్చారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అతడిని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. దీంతో ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తహవ్వూర్ రాణాను భారత్‌కు తీసుకురావడంపై ముంబయి దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ... తహవ్వూర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ కృషిచేస్తోంది. పాకిస్థాన్‌లో దాగి ఉన్న ఉగ్రవాదులతో పాటు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని శిక్షించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.. అజ్మల్ కసబ్ మాదిరిగా ఉగ్రవాదులకు మరణ దండన విధించాలి. పాకిస్థాన్‌లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను భారత్‌కు తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. ఇప్పటికీ పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడుల్లో బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముంబయి దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న ఆమె.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకున్నానన్నారు. అప్పుడు తన వయస్సు పదేళ్లేనని చెప్పారు. ముంబై దాడిలో 10 మంది ఉగ్రవాదులు ముంబయిలోని వివిధ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 166 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం యావత్ ప్రపంచాన్ని తీవ్ర విషాదానికి గురిచేసింది.

## బిఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి

నిజామాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): దేశంలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్ల పోరాడిన తెలంగాణ నేల.. కెసిఆర్ పాలనలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు.

# నేటినుంచి సలేశ్వరం జాతర

## ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి

అచ్చంపేట,ఏప్రిల్10(సాక్ష్యం): చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి



రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల మీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశైలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచైత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశైలనికి 60కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహబాద్ మీదుగా 30 కిలో మీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో మీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శైలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశైలం అటవీప్రాంతంలో శ్రీశైలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.మీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.మీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.మీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా మన్ననూర్ నుండి 15 కి.మీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్పెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.మీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.మీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది. ఫరహాబాద్ నుండి పదికిలోమీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు ప్రక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం కనబడుతుంది. నల్లమల అటవీప్రాంతం, వన్యప్రాణులను సంరక్షణకు సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వాళ్లు మాత్రమే రాగలరు. ఈ నెల 11, 12, 13 వరకు మూడు రోజులపాటు- సలేశ్వరం జాతరకు అనుమతి ఉంటుంది. చెంచుల ఆచార వ్యవహారాల ప్రకారం జాతరలు నిర్వహించుకునేందుకు ఆటవీశాఖ ఆటంకం కల్గించదు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు అటవీ పరిసరప్రాంతాల్లో ఎ÷-లాస్టిక్ వాడకం, బీడీ, చుట్ట, సిగరేట్ కాల్చడాన్ని పూర్తిగా నిషేధించారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 30.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ) నుండి రుణగ్రహీతలు/హామీదారులు రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 07.08.2023 |
|---|---|
| **1) అశోక్ కుమార్ మలిశెట్టి తండ్రి శ్రీ గిరి రావ్,** వయస్సు: 45 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 4-2-151/65, శ్రీనివాస నగర్, సత్య సాయి ఆశ్రమం, ఖమ్మం రూరల్, గాంధీ చౌక్, ఖమ్మం జిల్లా, పిన్ కోడ్: 507003, సెల్ నెం. 9666355355. ...రుణగ్రహీత నెం. 1. **2) మలిశెట్టి వరుణ్ కుమార్, తండ్రి: రవి కుమార్,** వయస్సు: 28 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 4-3-42, గుట్టల బజార్, జహీర్ పుర, ఖమ్మం జిల్లా, పిన్ కోడ్: 507003, సెల్ నెం. 9347347999 ...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 1. **3) అకిటి దివాకర్ తండ్రి అంజయ్య,** వయస్సు: 46 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 4-4-107/ఎ, జహీర్‌పుర, ఖమ్మం జిల్లా, పిన్ కోడ్: 507003, సెల్ నెం. 9704475019. **...సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 2.** | డిమాండ్ నోటీసు తేదీ: 06.03.2025<br>రావలసిన బకాయి మొత్తం రూ. 29,86,438/-<br>రుణము మొత్తం రూ. 30,00,000/- |

**MTHKUTF2304290004 - స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: మలిశెట్టి అశోక్ కుమార్, డాక్యుమెంట్ నెం. 15707/2024, ఐటం నెం. 1:** ఎస్ఆర్ఓ ఖమ్మం పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఖమ్మం, ఖమ్మం అర్బన్ రెవెన్యూ మం॥ వద్ద సర్వే నెం. 184 (పట్టాదారు పాస్‌బుక్ ప్రకారం 184/ఎ (పహాని ప్రకారం) 215.48 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: దాత అయిన మలిశెట్టి శరత్ కుమార్ యొక్క షెడ్ మరియు ఖాళీ భూమి, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: దాత అయిన మలిశెట్టి శరత్ కుమార్ యొక్క షెడ్ మరియు ఖాళీ భూమి.
**ఐటం నెం. 2:** ఎస్ఆర్ఓ ఖమ్మం, ఖమ్మం పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఖమ్మం, జహీరాబాద్ వద్ద 288.42 చ॥గ॥లు, ఆర్‌సిసి 1090.25 చ॥అ॥లతో కవర్‌చేయబడి, ఆర్‌సిసి రూఫ్ మొదటి అంతస్తు ఇంటి నెం. 3-8-142 భాగము, 3-8-143 భాగము (పాతది), 3-8-143/1 (కొత్తది) యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: మలిశెట్టి విజయ్ కుమార్ గృహము, పడమర: 40 అడుగుల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం: 30 [illegible]

[illegible]

తేదీ: 10.04.2025,
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## పిల్లలు పరిశుభ్రత పాటించాలి: విజయకుమారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 10,(సాక్ష్యం న్యూస్)



పిల్లలు పరిశుభ్రత పాటించాలని అంగన్వాడి ఉపాధ్యాయురాలు పోడెం విజయకుమారి అన్నారు. గురువారం మణుగూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన మూడవ రోజు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు తప్పకుండా పరిశుభ్రత పాటించాలని లేనియెడల ఇన్ఫెక్షన్స్ వస్తాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు సున్న నుండి ఆరు సంవత్సరాల వరకు రక్తహీనతకు గురవుతున్నారు, కావునా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ఏఎన్ఎం చంద్రకుమారి, వీరమాత , వెంకటరమణ, ఆయమ్మ రుక్మిణి, రజిత, రమాదేవి, లక్ష్మీ, ఖళిదా, తదితరులు , పాల్గొన్నారు.

## తుడుందెబ్బ రాష్ట్ర మహా సభకు తరలి పోదాం

### తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10 (సాక్ష్యం న్యూస్)

ఏప్రిల్ 12,13,14 తేదీలలో కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం ఆదివాసిల ఆశాజ్యోతి గోండ్ బొబ్బిలి ఆదివాసీల యుద్ధ వీరుడు కొమురం భీమ్ అసువులు బాసిన పోరాట భూమిలో ఆదివాసీ



హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను నిర్వహణ చేయడం జరుగుతుందని తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు ఈ రోజు ఏటూరునాగారం లోని ఐటీడీఏ ప్రాంగణం లో గోండ్ వీరుడు కొమురం బీమ్ దాదా విగ్రహం వద్ద ముఖ్య నాయకుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రము లోని ఆదివాసులు తమ అస్తిత్వం కోసం పోరాటం చేయాలనీ శంకల్పించి తుడుందెబ్బ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ కోసం రాష్ట్ర మహాసభలను ఏర్పాటు చేశామని,ప్రభుత్వాలు, భూర్జవ రాజకీయ పార్టీలు ఆదివాసీ లను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వలస వాదుల ఓటు బ్యాంక్ కోసం, ఆదివాసీల హక్కులు చట్టాలను అమలు చేయకుండా, దోపిడీ దారులకు రక్షణ కవచం లా ఉంటున్నాయని అందుకే ఆదివాసీలు తమ జాతి అస్తిత్వం కోసం,పోరాటమే మార్గమని గుర్తుంచుకొని తుడుందెబ్బ కొన సాగిస్తున్న ఉద్యమం లో మమేకం కావడం కోసం సన్నద్ధం కావాలని,ఈ రాష్ట్ర మహా సభలకు వక్తలు మొదటి రోజు ఆచార్య ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ, రెండవ రోజు ఓయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశిం,మూడవ రోజు విశ్రాంత ప్రొఫెసర్ హరగోపాల్ గార్లు పాల్గొంటారని,ములుగు జిల్లా ఏటూరునాగారం, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ల నుంచి కార్యకర్తలను తరలింపు కోసం,రెండు బస్ లను ఏర్పాటు చేశామని, కార్యకర్తలు,నాయకులు ఈ సౌకర్యం ను ఉపయోగించుకొని తరలి రావాలని పిలపునిచ్చారు కార్యక్రమం లో కో కన్వీనర్లు చందా రఘుపతి రావు,కుంజ నారాయణ,ములుగు జిల్లా కార్యదర్శి వంక నరేష్,వంక సాంబయ్య లు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి

### ములుగు జిల్లా డివిజన్ అధ్యక్షుడు శోభన్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10 (సాక్ష్యం న్యూస్):

ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలను. 12.13.14 న కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొమురం భీమ్ యుద్ధభూమి జోడేఘాట్ లో రాష్ట్ర మహా సభలను నిర్వహిస్తున్నట్లు ఈ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ములుగు డివిజన్ అధ్యక్షులు పోవడం శోభన్ పిలుపునిచ్చారు ఈ మహా సభలను తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని జిల్లాల.మండలాల.రాష్ట్ర కమిటీలు అనుబంధ సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. భవిష్యత్తు కార్యచరణ నూతన కమిటీ ఎన్నిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## సంస్కృతిక కార్యదర్శిగా అడ్వకేట్ రాచర్ల రాజు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10(సాక్ష్యం న్యూస్):



ములుగు జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కాల్చరర్ సెక్రటరీగా రాచర్ల రాజ్ కుమార్ అడ్వకేట్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. తనపై నమ్మకం ఉంచి బార్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్నిక చేయడంతో తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన రాచర్ల రాజుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణానికి విఘాతం కలిగించిన యువత పై కేసు నమోదు

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్య ప్రాంతంలో పర్యావరణానికి విఘాతం కల్పించిన నలుగురు యువకుల పై కేసు



నమోదు చేసి ఓ ద్విచ వాహనం సీజ్ చేసిన సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్. ప ర్యా వ ర ణ పరిరక్షణ కై అటవీ శాఖ సిబ్బంది ని ర ం త ర ం వి ధ ు ల ు నిర్వహిస్తున్నారు. అడవులలో అక్కడక్కడ కొందరు యువకులు మద్యం సేవించి విచ్చలవిడిగా మద్యం, ప్లాస్టిక్ బాటిల్స్ వేసి పర్యావణానికి విఘాతం కల్పిస్తున్నారని నలుగురి వ్యక్తుల పై వైల్డ్ లైఫ్ చట్టం 1972 చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఓ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. ప్రతీ ఒక్కరు అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో బాగం పంచుకోవాలని ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ అన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

### మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 10 (సాక్ష్యం న్యూస్):

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ



యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా డ్రగ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉ ఒండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. సిఐ అనుముల శ్రీనివాస్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణుక. డాక్టర్ సుమలత. లు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ. మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉ దాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన,




డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు. డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది. డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం. ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. డాక్టర్ సుమలత.డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య. పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "పోషణ పక్షం" విజయవంతం చేయాలి

- ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 10 (సాక్ష్యం న్యూస్):

పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయ%శీ% తోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ మరియు జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు(మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉ భకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తం గా ఉన్నహో4 ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు, బాలింతలలో పోశకాహారలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి పి ఆర్ ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డి నేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 10 (సాక్ష్యం న్యూస్):

ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి




ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు. తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు. మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది. ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉ పాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్దులయ్యారు. ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన చైర్మన్

వలిగొండ, సాక్ష్యం:

వలిగొండ మండల్ యాదాద్రి భువనగిరి జిల్లా, అరూరు గ్రామంలో ...కట్ట మైసమ్మ బొడ్రాయి గుడి పనులు పరిశీలించిన చైర్మన్, %జ,చీ%, రెడ్డి మాట్లాడుతూ గుడి త్వరగా కంప్లీట్ కావాలని ఈ పండుగ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకుంటారు గ్రామదేవతల వలనే గ్రామంలో ఉండే ప్రజలు సుఖశాంతులతో ఉ ంటారని నమ్మకం అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండారు నరసింహారెడ్డి పోలేపాక



చంద్రయ్య పోలేపాక చెమ్మయ్య చిలకమర్రి కనకాచారి బండి రవికుమార్ బుర్ర మల్లేశంఓరుగంటి రామచంద్రం ఆవుల బిక్షపతి వెలిమినేటి సంతోష్ కొత్త రామచంద్రం జినుకలఉదేష్ పిట్టల సుధాకర్ మర్రి అశోకపోలేపాక నరసింహ సూర పల్లి వెంకటేశం సింగన బోయిన కృష్ణ బాసాని సత్తయ్య బోగారం నవీన్ పోలేపాక సునీల్ బోగారం దాసు మీసాల మచ్చగిరి మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన వారిని ఆదుకోవాలి

### ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10(సాక్ష్యం న్యూస్)

అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను, ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని మాజీ జెడ్పీ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ములుగు జిల్లా కలెక్టర్ కు గురువారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా బడే



నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున అందించాలని అన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఐదు లక్షల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారిని కోరారు, మంగపేట మండలంలోని నరసింహసాగర్, తిమ్మంపేట, రమణక్కపేట , చుట్టుపక్కల ప్రాంతాలలో మిర్చి, తోటలు భారీగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అధికారులు పంట నష్టం అంచనా వేసి సాయం అందించాలని అన్నారు,కన్నాయిగూడెం మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని అన్నారు. అదేవిధంగా గోవిందరావుపేట మండలంలోని పస్రా, బుసాపూర్, దుంపిల్ల గూడెం, కోట గడ్డ, రాంనగర్, చుట్టుపక్కల ప్రాంతాలలో మామిడి తోటలు, వరి పొలాలు, భారీగా పంట నష్టం జరిగిందని, అదేవిధంగా ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సాయం అందించాలని కలెక్టర్ ని కోరారు.

## రైతులకు తక్షణ సహాయం అందించాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10(సాక్ష్యం న్యూస్)

ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను బిఆర్ఎస్ పార్టీ ములుగు మండలం నర్సింహాసాగర్ మల్లూరు తిమ్మంపేట శనగకుంట గ్రామాలలో గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి చేతికొచ్చిన వరి పంట మొత్తం నేలపాలై వడ్ల రాలిపోవడం జరిగిందని ప్రభుత్వ స్పందించి పంట నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం చేయాలని ఆరు గాలం



కష్టపడి పండించిన పంట నేలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రైతులు అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే అకాల వర్షానికి చేతికొచ్చిన పంట మొత్తం భూమి పాలు అయిందని ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మంగపేట మండల అధ్యక్షులు కుడుమల లక్ష్మీనారాయణ మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణయ్య ఎడ్లపల్లి నరసింహారావు మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ ఎలవర్తి శ్రీనివాసరావు రాజమళ్ళ సుకుమార్ మాలికంటి శంకర్ మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య దంతనపల్లి నరేందర్ అల్లే జనార్ధన్ రాజా సాహెబ్ %ాణ% హుస్సేన్ కర్రీ శ్రీను చదలవాడ శ్యాంబాబు కౌసర్ పాషా పాక్స్ వైస్ చైర్మన్ కాదబోయిన నరేందర్ గ్రామం పార్టీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రేసు రమేష్ యూత్ నాయకులు గౌని రమేష్ సీనియర్ నాయకులు బెల్లి కుమార్ రేసు యాకన్న తోలం నర్సింహారావు నైనారపు కేశవులు కండ్రా వెంకటేశారావు గోసుల ఐలయ్య ఏటూరుగారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి భోజరావు,పూజారి సతీష్ బోడ ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ముఖ్య ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అకాల వర్షం తో నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతులు పెట్టుబడి పెట్టి



పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 40 వేల వరకు నష్టపోయారని వాపోయారు దీంతోపాటు మామిడి, మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవ డానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్య, సునీల్ ఉపాధ్యక్షులు. కంచర్ల రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ, సహాయ కార్యదర్శి నందు కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 25, 26, 27న ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10(సాక్ష్యం న్యూస్)

ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి




రవితేజ ఏటూర్ నాగారం మండలం కేంద్రంలో గోడపత్రికల ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జాగటి రవితేజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి అదే విధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల కాక పేద మధ్యతరగతి కుటుంబాల నుండి చదువుతున్న విద్యార్థులకు అనేక ఇబ్బందులు పడుతున్నరు అని వారు అన్నారు దానితో పాటు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అద్దె భవనాలతో ఉన్నటువంటి ప్రభుత్వ భవనాలు నిర్మించాలని సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు పెంచామని హాస్టల్లో సంబరాలు జరిగింది కానీ ఇప్పటివరకు హాస్టల్లో ఎటువంటి బిల్లులు రాక వార్డెన్లు అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది అన్నారు ముఖ్యంగా ఈ ములుగు జిల్లాలో విద్య ప్రతి విద్యార్థికి అందజేయాలని ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తులో విద్య అభివృద్ధి గురించి ఈ మహాసభలో చర్చించావ్ పోతున్నాం కావున ఈనెల 25 26 27 ఖమ్మంలో జరిగే మహాసభలను విద్యార్థి విద్యార్థులు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కోరుతూ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బట్ట స్వామి ,మండల అధ్యక్షులు ముఖ్యర ధనుష్, మండల నాయకులు సాయి మిథున్, రక్షయ్ , రాహుల్ తరితులు పాల్గొన్నారు

## షిర్డీ సాయిబాబా మందిరంలో భక్తులకు అన్నదానం

**వైష్ణవ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు**
**అన్నదానంలో పాల్గొన్న 400 మంది భక్తులు**

కోదాడ ఏప్రిల్ 10 (సాక్ష్యం)

కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో ఉన్న శ్రీ షిర్డీ



సాయిబాబా మందిరంలో గుగులోతు శ్రీహరి అఖిల దంపతుల కుమారుడు వైష్ణవ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా 400 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి చైర్మన్ నల్లపాటి నరసింహారావు ,కుటుంబ సభ్యులు బాబును ఆశీర్వదించారు..ఈ సందర్భంగా గుడి చైర్మన్ మాట్లాడుతూ…జన్మదిన వేడుకల్లో కూడా భక్తులకు అన్నదానం చేయడం మహా అద్భుతమని అన్నారు.ప్రతి గురువారం అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, ముంద్ర సాంబశివరావు, కొల్లూరు శేషు, అలస్కాని సర్వేశ్వరావు, గుగులోతు వెంకటేశ్వర్లు సుమతి, గుగులోతు శ్రీహరి అఖిల,వెంకటేశ్వర్లు, పార్వతి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందరితో కలిసిపోతూ... సామాన్యుడిలా పేదింట అరిటాకులో భోజనం

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ సలీం

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 10 (సాక్ష్యం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నియోజకవర్గంలోని ప్రతి వార్డులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం ఏ సలీం, 39వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చాంద్ సుల్తానా లు కలిసి అశోక్ నగర్ లో నివాసం ఉంటున్న రేషన్ కార్డు లబ్ధిదారురాలు లక్ష్మమ్మ, నాగమణిల పేదింటి ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నము,పప్పు,సాంబారు, పచ్చడి,మజ్జిగ,లతో వారి కుటుంబ సభ్యులతో కలిసి అరిటాకు లో భోజనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దారిద్యరేఖకు దిగువనున్నటువంటి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ను ప్రతి పేదవారికి అందిస్తున్నదని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదవానికి తినటానికి తిండి,ఉండటానికి ఇల్లు, పిల్లల చదువుల కోసం విద్య,ఉచిత కరెంటు అన్న నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందన్నారు.

పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు సంక్షేమ



పథకాలు అందిస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేదుకే చౌక్ దారుల దుకాణంలో అందరికీ ప్రతినెల సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని వారన్నారు. సామాన్యుల ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్న సలీం కు వార్డు ఇన్చార్జి చాందు సుల్తానాకు వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు.వారి వెంట భోజనం చేసిన వారిలో చాకలి లక్ష్మమ్మ దైద నాగమణి నిజాముద్దీన్ రామ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఇజిఎస్, నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో



ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషితో నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గురువారం బురహానపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుండి 5 లక్షలు సీడీఎఫ్ నుంచి 15 లక్షలు సీసీ రోడ్లు నిర్మాణం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులుకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభివృద్ధిని అడ్డుకోవద్దని అన్నారు. వారితోపాటు జిల్లా నాయకులు కోట వెంకటరెడ్డి నల్ల శ్రీకాంత్ రెడ్డి మచ్చ వెంకట నరసయ్య కొండి సోమయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ బానోతు నరేష్ నాయక్ గ్రామ నాయకులు షేక్ అమీన్ సాబ్ మహేందర్ కొమరయ్య సూత్రపు వెంకన్న బానోతు బోడియ బానోతు హరి మక్కల వెంకటనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సానుకూల దృక్పథాన్ని పెంచాలి

**దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు ఇవ్వాలి**
**సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు చేసేవారికి మీడియాలో ప్రాధాన్యం ఇవ్వకూడదు**
**భారత గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**
**వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సమావేశం**

టీ జీ బ్యూరో చీఫ్ హైదరాబాద్ ఏప్రిల్ 10

సానుకూల దృక్పథం పెంపొందించేలా, ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా మీడియా కృషి చేయాలని భారత గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధులు గురువారం



వెంకయ్యనాయుడుగారిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన శ్ర విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ ప్రతిని వెంకయ్యనాయుడుగారికి అందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలు సంచనాలకు దూరంగా, వాస్తవాలకు దగ్గరగా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమాజ నిర్మాణంలో, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన మీడియా విశ్వసనీయతను పోగొట్టుకోకూడదని సూచించారు. పాత్రికేయులు నిత్యం దేశహితాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. దేశానికి హాని కలిగించే వార్తలను, సమాచారాన్ని ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు.

ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం మన దేశానిదని గ్రహించాలని, అందుకే దేశానికి హాని కలిగించే విధంగా వార్తలు రాయకూడదని సూచించారు. దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు, ప్రకృతి వనరులను పరిరక్షించే విధంగా ప్రోత్సహించే వార్తలు రావాలన్నారు.

"జర్నలిజం అంటే ఏ ఇజం వైపు మొగ్గు చూపకుండా నిజం మాత్రమే వినిపించే, చూపించే విధంగా ఉండాలి. కొంతమంది నేతలు సమాజాన్ని చీల్చే విధంగా, కులమత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. జర్నలిస్టులు అటువంటి వారికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకూడదు. జాతీయతా భావాన్ని పెంచే విధంగా, సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి పాటుపడే నేతలకు మద్దతుగా జర్నలిస్టులు, మీడియా ఉండాలి." అని సూచించారు.

### ఒకే దేశం-ఒకే ఎన్నికతో ప్రయోజనం

ఒకేదేశం-ఒకే ఎన్నిక ప్రతిపాదనపై ఇటీవల దేశవ్యాప్తంగా చర్చజరుగుతుండడంపై స్పందిస్తూ జమిలి ఎన్నికల వల్ల చాలా ప్రయోజనం ఉందన్నారు. కొన్ని పార్టీలు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడం హేతుబద్ధంగా లేదని చెప్పారు. ప్రాంతీయ పార్టీలకు ముప్పు అన్న వాదనలో పసలేదన్నారు. ఒకేసారి కేంద్రానికి, రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించినా కేంద్రంలో ఎవరికి ఓటువేయాలో, రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలో ప్రజలు వివేచనతో, విచక్షణతో నిర్ణయం తీసుకోగలరని స్పష్టం చేశారు. జమిలి ఎన్నికలను వ్యతిరేకించడం అంటే ప్రజల విజ్ఞతను ప్రశ్నించడమే అన్నారు. లోక్ సభకు, ఏదైనా రాష్ట్రానికి ఒకేసారి ఎన్నికలు జరిగినా కేంద్రంలో ఒక పార్టీని, రాష్ట్రంలో మరో పార్టీని ఎన్నుకున్న సందర్భంగా గతంలో చాలా ఉన్నాయని ఉదాహరణలను ఉటంకించారు.

### మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి

మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని వెంకయ్యనాయుడు చెబుతూ నూతన విద్యావిధానం మాతృభాషలో ప్రాథమిక విద్యబోధనను తప్పనిసరి చేయడం మంచి పరిణామన్నారు. త్వరలోనే సాంకేతిక విద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా మాతృభాషలోనే వస్తాయన్నారు. బ్రిటిష్ వలసపాలకులు పోతూ పోతూ ఆంగ్లభాషను మనపై రుద్ది వెళ్లారని, సంపదను కొల్లగొట్టుకుని వెళ్లడమే కాకుండా కొంత మంది మనసులను కూడా దోచుకుని వెళ్లారని, అందుకే వారు రుద్దిన చరిత్రకే ప్రాచుర్యం కల్పిస్తున్నారని చెప్పారు. అలెగ్జాండర్, రాబర్ట్ క్లైవ్ వంటి వారిని గ్రేట్ అన్నారని, మన ఛత్రపతి శివాజీ, మన వీరపాండ్య కట్టబ్రహ్మన, మన అల్లూరి సీతారామరాజు, మన రాణా ప్రతాప్ సింగ్, మన కొమరం భీం, మన రాణీ రుద్రమదేవి గొప్పవారు కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చిందని, ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారని చెప్పారు. మాతృభాష పట్ల ప్రజల్లో మమకారం పెరుగుతోందని చెప్పారు. మాతృభాషలో మాట్లాడుతూ మిగిలిన ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని, తెలుగు భాషకు మరింత ప్రాధాన్యం పెరగాలంటే తెలుగు మాధ్యమంలో బోధనకు, రాయితీల పథకాలకు ముడిపెట్టాలని సూచించారు.

### వక్ఫ్ సవరణ చట్టంపై..

వక్ఫ్ సవరణ చట్టంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ విశాల హితాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని ఎవరూ వ్యతిరేకించకూడదన్నారు. ధర్మకార్యాలకు ఇచ్చిన ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూసేందుకు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అందరూ గౌరవించాలన్నారు. వక్ఫ్ ఆస్తులు కొంత మంది స్వార్థపర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా చూడడమే ఈ చట్టం ఉద్దేశమన్నారు.

### రాజ్యాంగాన్ని గౌరవించాలి

మావోయిస్టుల శాంతి ప్రతిపాదనపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ప్రజలు శాంతిని స్వాగతిస్తారని, ఆయుధం పట్టడమే అసలు సమస్య అని, వారు ఆయుధాలు వీడాలని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. తమ సిద్ధాంతం బలమైనది అని విశ్వసించినప్పుడు ప్రజల తీర్పు కోరాలని, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్దతు కోరాలని అన్నారు.

### భాష హుందాగా ఉండాలి

కొంత మంది రాజకీయ నేతలు వాడుతున్న అభ్యంతకర భాషపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాజకీయాల్లో ఉన్నప్పుడు భాష హుందాగా ఉండాలన్నారు. బూతులు మాట్లాడే నేతలకు పోలింగ్ బూత్ లలో సమాధానం చెప్పాలని తాను ఎప్పుడూ చెబుతుంటానని, ప్రజలు అలాంటి నేతలకు బుద్ధి చెప్పడం మనం చూశామని చెప్పారు.కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా - తెలంగాణ గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్‌హాఅధ్యక్షుడు జోశ్యుల బాలకృష్ణ, హైదరాబాద్ కార్యదర్శి పి. కోటిరెడ్డి పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంలో చిలుకూరు వాసికి పతకం

చిలుకూరు, ఏప్రిల్ 10 (సాక్ష్యం):

చిలుకూరుకు చెందిన సంక్రాంతి విజయ శేఖర్ శిరీష ల కూతురు 'శాస్త్రాణి' భగవద్గీత పారాయణ పరీక్షలో పతకం సాధించింది. ప్రతి ఏటా




మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత పారాయణ పరీక్షలో పతాకం గెలుచుకుంది. కాగా నేడు హైదరాబాద్ లోని దిండిగల్ లో గల దత్త ఆశ్రమంలో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను అందుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యోగ విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హెడ్మాస్టర్ ధీరావత్ తావుర్య నాయక్

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చే నియామక పత్రం**

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్10 (సాక్ష్యం న్యూస్):



తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన ధీరావత్ తావుర్య నాయక్ ఈ సందర్భంగా పత్రికా ప్రతినిధులతో1 మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు తనవంతుగా నిర్వహిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్రగిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,రమావత్ జవహర్ నాయక్ లకు ప్రత్యేకంగా ధీరావత్ తావుర్య నాయక్ కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు వంకడుత్ అఖిల్ నాయక్,నరేష్ నాయక్,కోటి నాయక్,ముని నాయక్ తోపాటుగా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అంటే బిఆర్ఎస్‌కు భయం

**- తెలుగుదేశం పార్టీ నాయకుడు పోగుల సైదులు గౌడ్**

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 10 (సాక్షం న్యూస్):

బిఆర్ఎస్ నాయకులకి చంద్రబాబు నాయుడు పేరు జపం చేయనిది పూటైనా గడవదు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ఎద్దేవాచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అంటే బి ఆర్ ఎస్ నాయకులకు భయం పట్టుకుంది అన్నారు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుందన్న భయంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులకు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి అవేమి కనపడకుండా ప్రతిరోజు చంద్రబాబు నాయుడు జపం చేస్తూ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ హామీలు, సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదు అయినా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వాటి గురించి మాట్లాడరు ఎందుకంటే గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా చేసింది ఏమీ లేదు కావున వారి లోపాలు బయట పడతాయి అన్న భయంతో రాజకీయంగా లబ్ధి చేకూరడానికి పదేపదే నారా చంద్రబాబు నాయుడు ( జపం చేస్తున్నారన్నారు.బిఆర్ఎస్ ప్రజాక్షేత్రంలోని సమస్యలపై కాకుండా పదేపదే పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారు. రాజకీయ మనుగడ కోసం పదేపదే తెలంగాణ సెంటిమెంటు పదే పదే తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టడాన్ని తెలంగాణ ప్రజలు చీత్కరిస్తారన్నారు. గతంలో బి ఆర్ ఎస్ నాయకులు చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే టిఆర్ఎస్ పార్టీని ఓడించిన సంగతి మరవొద్దు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి దాదాపు 12 సంవత్సరాల తర్వాత మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొడితే ప్రజలు బిఆర్ఎస్ ను రాజకీయ పార్టీ గా కాకుండా విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీ అనే అభిప్రాయంతో తిరస్కరిస్తారన్నారు

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

పాపన్నపేట,ఏప్రిల్ 10 (సాక్ష్యం):

మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల ప్రత్యేక అధికారి డీఎల్పీవో సురేష్ బాబు పరిశీలించారు. ఈసందర్బంగా సీనియర్ సహాయకులు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.



# నేటినుంచి రెండ్రోజులు తుంబురతీర్థ ముక్కోటి

## భారీగా ఏర్పాట్లు చేసిన టిటిడి

తిరుమల,ఏప్రిల్10(సాక్ష్యం): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు- 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి 11,12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు- చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఈ రెండురోజుల్లో ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటు-లో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి




అనుమతి లేదు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టె-లు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేయడమైనది. ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు- వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం. తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం. ఒక ప్రళయకాలంలో తుంబురుడనే గంధర్వుడు ఈ తీర్థంలో మునగడంతో పునీతుడయ్యాడు. ప్రళయానికి గుర్తుగా ఇక్కడ కొండ చీలి ఉంటుంది. అక్కడే తుంబురతీర్థం ఉంటుంది.

# విశాఖ మేయర్ పీఠం పోరు

## 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం

## పోటాపోటీగా వైకాపా, టిడిపిల క్యాంపులు

## విదేశాలకు తరలిన కార్పోరేటర్లు

విశాఖపట్టణం,ఏప్రిల్10(సాక్ష్యం): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్ లు నడుపుతున్న టీడీపీ, వైసీపీలు శిబిరాలను




విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష చుట్టూ ఉత్కంఠ రెట్టింపైంది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా.. గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి.. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని.. మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది.. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ ఆఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు-, కూటమి.. ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించేసింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాల్పోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్టు- తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీ-వలకూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వున్న లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో వైసీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్ని అమలు చేస్తోంది. మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కొన్నిరోజులుగా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్ పై అవిశ్వాసం ప్రకటించిన కూటమి.. ఇప్పుడు డిప్యూటీ- మేయర్ కు నోటీ-సులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా.. జనసేన ఓటు కీలకంగా మారింది.. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా.. క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్టు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటుదేలుతున్నాయి.

# కొండపల్లి బొమ్మల ఔన్నత్యం చాటాలి

## భావితరాలకు అందుబాటులో సృజనాత్మక సంపద

## ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అభివృద్ధికి కృషి

## జిల్లా కెలక్టర్ లక్ష్మీశ వెల్లడి

విజయవాడ,ఏప్రిల్10(సాక్ష్యం): హస్త కళాకారుల చేతుల నుంచి జీవం పోసుకొంటూ దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా.. వన్నె తగ్గని సృజనాత్మక సంపదను భావితరాలకు అందించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయని.. భౌగోళిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు- తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు- తెలిపారు. బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క, అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మలు తదితర విశేషాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు-గా ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కొండపల్లిలో పర్యటించే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ బిల్లుపై వైకాపా దొంగాట

## ఘాటు విమర్శలు చేసిన నారాయణ

తిరుపతి,ఏప్రిల్10( సాక్ష్యం): వక్ఫ్ బిల్లుపై వైకాపా దొంగాట ఆడిందని సీపీఐ నేత నారాయణ విమర్శించారు. వైకాపా ద్వంద్వ ప్రమాణాలు అవలంబిస్తోందని మండిపడ్డారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా రాజ్యసభలో ఒకలా.. లోక్‌సభలో మరోలా మద్దతిచ్చిందని చెప్పారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈ నెల 12న నిరసనలు చేపడుతున్నట్లు- తెలిపారు. పోలీసుల మనోధైర్యం దెబ్బతీసేలా జగన్ మాట్లాడకూడదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇష్టమొచ్చినట్లు- మాట్లాడటం తప్పు అని పేర్కొన్నారు. ట్రేడ్ వార్ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుంది. చింతపల్లె అటవీ ప్రాంతానికి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వెళ్లడం, రాత్రి బస చేసిన విధానం బాగుంది. వచ్చే ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతోనే భాజపా భాష, డీలిమిటేషన్, వక్ఫ్ బోర్డు అంశాలను ముందుకు తీసుకుని పోతోంది. వక్ఫ్ బోర్డు ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వాలనేది ఆ పార్టీ కుట్రని నారాయణ విమర్శించారు.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

**మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన**

**జగన్ 2. పాలన కోసం ప్రజలు ఎదురుచూపు**

**చంద్రబాబు హామీలు విస్మరించి అబద్దాలతో కాలక్షేపం**

**పాత బీహార్‌లో ఎపి తయారయ్యింది..**

**రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది**

**కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్**

అమరావతి,ఏప్రిల్10(సాక్ష్యం): ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్దాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి





విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్చగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## ఒంటిమిట్ల కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

### 28 కౌంటర్లలో భక్తులకు తలంబ్రాల పంపిణీ

తిరుమల,ఏప్రిల్10(సాక్ష్యం): ఒంటిమిట్ట రామాలయంలో శనివారం జరగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకోసం టిటిడి భారీగా ఏర్పాట్లు చేయడంతో పాటు, లడ్డూలను కూడా సిద్దంచేసింది. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు- చేశారు. ప్రతి గ్యాలరీలో పారామెడికల్, పోలీసులు, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు తలంబ్రాలు, లడ్డూ, కంకణం, అన్నప్రసాదాలు అందించనున్నారు. కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. షెడ్ల వద్ద పానకం, మజ్జిగ, చలివేంద్రం, కూలర్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు, సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు-చేశాం. 2,500 మంది పోలీసులు, 400 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా కల్పిస్తున్నాం. ఆలయ పరిసరాల్లో 130 సీసీ కెమెరాలు, 7 డ్రోన్లతో పర్యవేక్షిస్తామని తెలిపారు.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

### టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

అమరావతి,ఏప్రిల్10(సాక్ష్యం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కిరణ్ ఉన్నట్లు గుర్తించిన గుంటూరు జిల్లా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. సోమవారం రోజున వైఎస్ భారతిపై నిందితుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం కాస్త టీడీపీ పెద్దల వద్దకు చేరింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో గురువారం కిరణ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని గుంటూరు జిల్లా పోలీసులకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో కిరణ్ కుమార్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకుని అరెస్టు చేశారు. కిరణ్ అసభ్యకర వ్యాఖ్యల వీడియో పెద్దఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయిన వెంటనే.. అతను క్షమాపణలు కోరాడు. తాను క్షమించరాని నేరం చేశానని అన్నాడు.

## కాకాణి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

### లుకౌట్ నోటీసులు జారీచేసిన పోలీసులు

నెల్లూరు,ఏప్రిల్10(సాక్ష్యం): వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ-, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు- ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్ని వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసులు అదుపులో మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

గుంటూరు,ఏప్రిల్10(సాక్ష్యం): వైసీపీ పార్టీ మాజీ ఎంపీ గోరెంట్ల మాధవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ సతీమణి భారతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి నిందితుడిగా ఉన్న చేబ్రోలు కిరణ్‌ను అందుపులోకి తీసుకున్నారు. ఇక అదుపులోకి తీసుకుంటున్న సమయంలో మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తున్న సమయంలో గోరెంట్ల మాధవ్ పోలీసు వాహనాన్ని వెంబడిస్తూ, ఆ వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గోరంట్ల మాధవ్ చేయి చేసుకునే ప్రయత్నం, అలాగే ఎస్కార్ట్ వాహనాన్ని అడ్డగించడం వల్ల పోలీసుల విధులకు ఆటంకంగా భావిస్తూ ఆయనపై కేసు నమోదు చేసినట్లు- సమాచారం. ఈ ఘటనతో గుంటూరు జిల్లాలో కొంత ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎంపీ మాధవ్‌ను అరెస్ట్ చేయడం రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ స్పందించారు. యూట్యూబ్ ఛానెల్ లో కిరణ్ మాజీ సిఎం భార్యపై అసభ్యకరంగా మాట్లాడాడని, దీంతో అతన్ని అరెస్టు చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం నాలుగు కేసులు కిరణ్ పై ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి రజిని పై కూడా అసభ్యకరమైన పోస్టులు కిరణ్ పెట్టాడని, దానికి సంబంధించి కూడా కేసు నమోదైందని తెలిపారు. అయితే అతడిని ఆరెస్ట్ చేసి వాహనంలో తరలిస్తున్న సమయంలో గోరంట్ల మాధవ్ వెంబడించినట్లు సమాచారం ఉందని, ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని తెలిపారు.

## పోలీసులపై ఇంత నీచంగా వ్యాఖ్యలా

### జగన్‌పై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

విజయనగరం,ఏప్రిల్10(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రావాలంటే... యుగాంతం అయిపోవాలి అంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఎద్దేవా చేశారు.. విజయనగరం జిల్లా మెంటాడ మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆమె.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు.. ఓ మాజీ సీఎం.. పోలీసుల బట్టలు ఊడదీస్తాననడం ఎంతవరకు కరెక్ట్ అని నిలదీశారు.. జగన్ సభ్యత సంస్కారం లేని వారిలా మాట్లాడుతున్నారు అని ఫైర్ అయ్యారు.. గొడ్డలి పోటు-కు.. గుండె పోటు-కి తేడా తెలియని వారు.. కోడి కొత్తి డ్రామాలు చేసినవారు.. పదవులు కోసం.. సొంత తల్లినే ఇంటి నుండి గెంటశారు.. ఆస్థి కోసం చెల్లిని బయటకు నెట్టేసినవారు అంటూ కామెంట్ చేశారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న జగన్ మోహన్ రెడ్డికి వన్ ప్లెస్.. వన్ భద్రత ఇవ్వాలి.. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి వారు కాబట్టి , జగన్ మోహన్ రెడ్డి.. నీకు అంత సెక్యూరిటీ- ఇచ్చారు.. నీకు 200 మంది పోలీసులు ఎందుకు, నీ డ్రామాలు వినడానికి ఎవరూ రెడీగా లేరన్నారు సంధ్యారాణి.. నీ వద్దకు జనాలు రావడం లేదు.. 100 మందిని డబ్బులు ఇచ్చి తెప్పించుకొని.. మీద.. మీద పడేసుకొని, ఇది పోలీసులు వైఫల్యం అని చెబుతున్నావు.. పోలీసులు యూనిఫామ్ నువ్వు తీసేస్తావా..? పోలీస్ యూనిఫామ్... అరటి తొక్క అనుకుంటు-న్నావా..? తీసి పారేయడానికి.. అని ఒక పోలీసు సోదరుడు బాగా అడిగాడు..? సె-టైర్లు వేశారు.. ఇక, వైసీపీ మరలా అధికారంలోకి రావాలంటే.. యుగాంతం అయిపోవాలి అని జోస్యం చెప్పారు.. రెడ్ బుక్ అంటే.. ఒక్కొక్కరికి షర్ట్ లు తడిసిపోతున్నాయిన అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం!

### పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామిరెడ్డి!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట్ మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ చేయడం చేశారు. అనంతరం పిఏస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం అని అన్నారు.



ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, శివంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా , ఉసిరికపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి గౌడ్ సత్య గౌడ్ శేఖర్ గౌడ్, మహేష్ గౌడ్ , లక్ష్మీనారాయణ, వరాల గణేష్,ఆలీ, భీమ్లా తండా దుర్గ నాయక్ మహేష్, పంచాయతీ కార్యదర్శి సుష్మ, పాంబండ మాజీ సర్పంచ్ శివులు, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గా నాయక్ , నాయకులు, యువకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెనోటిక్ లాబరేటరీస్ సేవలు అభినందనీయం!

### 3.5 లక్షల రూపాయల ఎలక్ట్రానిక్, ఫర్నిచర్ ఆట వస్తువులు ప్రాథమిక పాఠశాలకు అందజేత !!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
శివంపేట మండలం ఉసిరిక పల్లి ప్రాథమిక పాఠశాలకు జెనోటిక్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ తుర్కపల్లి మేడ్చల్ వారు ఎలక్ట్రానిక్ ఎల్ఈడి టీవీ, ఫర్నిచర్ ఆట వస్తువులు సిఎస్ఆర్ ఫండింగ్ ద్వారా అందజేశారు. కంపెనీ హెచ్ఆర్ కే శ్రీనివాస్ రెడ్డి సిఎస్ అబ్దుల్ గఫార్, మధుసూదన్ రెడ్డి నరసింహారెడ్డి వారి సహకారంతో ఉసిరికపల్లి గ్రామ గుర్రం సురేందర్ రెడ్డి



కంపెనీ వారిని సంప్రదించి వారి ఆధ్వర్యంలో ఈ పాఠశాలకు బహుకరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ బుచ్య నాయక్, టీచర్ సాయిలత, బిఆర్ఎస్ శివంపేట్ మండల సీనియర్ నాయకులు కృష్ణారావు, జనార్దన్ రెడ్డి కృష్ణ వేణు కుమార్ గోపాల్ కుందనపల్లి కృష్ణ కోటా కృష్ణ జయంత్ ప్రవీణ్ భాను ప్రశాంత్ గ్రామస్తులు, విద్యార్థుల జెనో టిక్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం!

### సిపిఆర్ చేసి కాపాడిన పోలీసులు!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శివంపేట మండలం దేవయ్యగూడెం తండాలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల



ప్రకారం.. లున్సవత్ రాజు అనే వ్యక్తి మద్యం మత్తులో తన తండ్రితో గొడవపడి ఉరివేసుకున్నాడు. బాధిత తండ్రి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వెళ్లి తలుపులు పగలగొట్టి ఉరివేసుకున్న రాజును కిందకు దింపారు. సిపిఆర్ చేసి పోలీస్ వాహనంలో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. లున్సవత్ రాజు కుటుంబ సభ్యులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పెంటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

### తాజా మాజీ జెడ్పిటిసి అబ్బా మహేష్ గుప్తా!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.



శివంపేట్ మండల కేంద్రంలోని గంగాయి పల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మనుక పెంటయ్య ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు పెంటయ్య కుమారుడు మహేష్ కు మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు తాటి పవన్ కుమార్ గుప్త అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్ల నర్సింలు గొల్ల శంకర్ హుస్సేన్ ఆంజనేయులు శ్రవణ్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తే చాలు...

## నిబంధనలు పట్టించుకోరు

### నిద్ర మత్తులో శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు

### కొండాపూర్ శ్రీరాం నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ కాంప్లెక్స్



శేరిలింగంపల్లి నియోజకవర్గం, సర్కిల్ 20, కొండాపూర్ డివిజన్ పరిధిలో పలువురు భవనాల యజమానులు నిబంధనలు పాటించడంలేదు. మున్సిపల్ అధికారులకు డబ్బులు ఇచ్చి ఇష్టారాజ్యాంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.కొండాపూర్,శ్రీరాం నగర్ లో ప్లాట్ నంబర్ 19,20లోని నిర్మించిన భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని పలువురు ఆరోపిస్తున్నారు. శ్రీరామ్ నగర్ ప్రధాన రోడ్డుపై పార్కింగ్ లేకుండా నిర్వహిస్తున్న అక్రమ కట్టడంపై శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే లేదనే సెల్లార్ అనుమతులు లేకున్నా అధికారులు ఎలా అనుమతి ఇచ్చారనే విమర్శలు వస్తున్నాయి.

శేరిలింగంపల్లి సాక్ష్యం :
ఐటి కారిడార్ కావడంతో శ్రీరాంనగర్ లో ట్రాఫిక్ విపరీతంగా ఉంటుందనీ ఇలాంటి ప్రాంతంలో కూడా పార్కింగ్ వసతి లేకుండా వాణిజ్య అనుమతులకి మించి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న చర్యలు ఎందుకు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవన అనుమతులకు విరుద్ధంగా భవన యజమాని సెల్లార్ మరియు రెండు స్లాబులను ఎలాంటి అనుమతి లేకుండా వేసినా కూడా శేరిలింగంపల్లి మున్సిపాలిటీ అధికారులు అటువైపు చూడడంలేదని, మామూళ్లు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయం నిర్మిస్తున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ట్రాఫిక్ కష్టాలు..**

ఐటి కారిడార్ కావడంతో ఇప్పటికే ట్రాఫిక్ విపరీతంగా ఉంటోంది. దానికితోడు రోడ్డుపై సెల్లార్ లేకుండా అక్రమ భవనం నిర్మిస్తుండడంతో అక్కడికి వచ్చిన వారు వాహనాలను నడి రోడ్డుపై పార్కింగ్ చేయాల్సి వస్తుంది. దీనితో ప్రాంతంలో మరింత ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు అభ్యంతర%శీ% వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము మరింత ట్రాఫిక్ నరకం అనుభవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నోటీసులతో సరి..**

శేరిలింగంపల్లి మున్సివల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు జారీ చేయడంతోనే అక్రమ నిర్మదారులు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కలిసి చేతులు తడుపుతున్నారని, వాటితో అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.
గతంలో కొండాపూర్ డివిజన్లో అనేక అక్రమ కట్టడాలను సీజ్ చేసిన అధికారులు, శ్రీరాంనగర్లో నడిరోడ్డుపై అక్రమంగా వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నా ఎందుకు పట్టించుకోవడంలేదనే పలువురు ప్రశ్నిస్తున్నారు. మామూళ్లు ముట్టడం వల్లే మున్సిపల్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు మరియు పెన్సిల్లు పంపిణీ

చిన్నకోడూర్/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
గురువారం రోజు అల్లిపూర్ గ్రామంలో ఎంపీపీఎస్ అల్లిపూర్ పాఠశాలలో



ప్రధానోపాధ్యాయులు సితారాములు అధ్యక్షతన ఎఎంసి వైస్ చైర్ పర్సన్ అక్కి అనిత సంతోష్ కుమార్ దంపతులు విద్యార్థుల పరీక్షలు ఉండటం వలన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు మరియు పెన్సిల్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చేయడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ అవుతు న్నది,తల్లిదండ్రులు ప్రైవేట్ రంగం వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశా లల్లోనే తమ పిల్లలను చదివిపిం చాలని గుర్తుచేస్తూ,ప్రైవేట్ స్కూల్లో చదువుతే పిల్లలు తల్లిదండ్రుల ప్రేమ లకు దూరం అవుతారని,ఇప్పటి నుం డే పిల్లల మెదడుపై భారం పడుతుం దని,తల్లిదండ్రుల పై ఫీజు భారం కూడా పడుతుంది అని గుర్తు చేశారు.మా బాల్యంలో ఇలాంటి సదుపాయాలు లేకుండే ఇప్పుడు ప్రైవేటు పాఠశాలల ను మించిన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో దొరుకుతున్నాయి, తల్లి దండ్రులు వచ్చే విద్యా సంవత్సరానికి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ అడ్మిషన్లు చేయించాలని కోరడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉ పాధ్యాయులు చాలా అనుభవంతో విద్యను నేర్పుతారని,వాళ్లు అన్ని రకాల పరీక్షలు శిక్షణ పొంది,పిల్లలకు శిక్షణ ఇస్తారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం చైర్ పర్సన్ మహంకాళి అర్చన,కుంబాల చంద్రశేఖర్, జంగాపల్లి శ్రీను, గోవిందారం బాలయ్య,జంగాపల్లి దేవయ్య,మోట్ల పవన్,బోయ తిరుపతి,శ్రీనివాస్,రవి, నాగరాజు, శంకర్,మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గ్రామస్థుల హర్షం..

పాపన్నపేట,ఏప్రిల్ 10 (సాక్ష్యం):
పాపన్నపేట డిసీసీబీ బ్యాంకు జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చడం పట్ల



గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం బ్యాంకు మేనేజర్ కిషన్,సిబ్బంది కి స్థానిక ఫోటో,వీడియో గ్రాఫర్ శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు.

## పబ్బ రమేష్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిఎంజి యువసేన సభ్యులు!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మిత్రుడు, మాజీ సర్పంచ్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా జన్మదినం



సందర్భంగా శివంపేట మండల పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు రమేష్ గుప్తకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నామని పిఎంజి యువసేన సభ్యులు అన్నారు.

## కేంద్రం రాజ్యాంగం పై చేస్తున్న కుట్రల ను తిప్పి కొట్టండి

### -సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ


సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
గురువారం రోజు సిద్దిపేట రూరల్ మండలం



పుల్లూరు గ్రామం లో జై బాపు,జై భీమ్,జై స%శీ%విధాన్ పేరుతో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్ర లో సిద్దిపేట నియోజకవర్గ ఇం చార్జి పూజల హారకృష్ణ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లా డుతూ రాజ్యాంగం పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రల ను తిప్పి కొట్టాలని కేంద్ర ప్రభుత్వ%శీ% రాజ్యాంగం ను మా ర్చాలని చూస్తుందని రాజ్యాంగం ను రక్షించు కొనే బాధ్యత మన అందరిపై ఉ న్నాదని,రిజర్వేషన్ ల కు ముప్పు తెచ్చే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని అభివృద్ధి సంక్షేమ లను విస్మరించి కులాల కు మతాలకు చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తుందని దీన్ని ప్రజలు అందరు గమనించి బీజేపీ ని బొంద పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిద్దిపేట రూరల్ నాయకులు రాములు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపిక్రిష్ణ,అక్బర్,పుల్లూరు ఆలయ కమిటీ చైర్మన్ కనక య్య,మ హిపాల్ రెడ్డి,అక్బర్,కోడాది శివ,చిన్న రూరల్ మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తార్నాక లోని తెలంగాణ రాష్ట్ర రాజ్యాభి లేఖ నిలయంలో ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోని డైరెక్టర్

సికింద్రాబాద్, సాక్ష్యం,ఏప్రిల్ 10.
తార్నాక లో ఉన్న తెలంగాణ రాష్ట్ర రాజ్యాభివేక నిలయంలో డైరెక్టర్ డాక్టర్ జరీనా పర్వీన్ ను తొలగిస్తున్నట్టు ప్రభుత్వ ఉ త్తర్వులు వచ్చిన ఆమె ఆ ఉత్తర్వులను. పట్టించుకోకుండా యధావిధిగా రోజు కార్యాలయంలో విధులు నిర్వహిస్తుందని సహచర ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ జరీనా పర్వీన్ పదవి విరమణ పొంది నప్పటికి ఇక్కడే సుమారు 15 సంవత్సరాలుగా తిష్ట వేసుకుని డైరెక్టర్ హోదాలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదవి విరమణ పొందిన పలువురిని వివిధ హోదాల్లో ఉద్యోగం చేసుకునే విధంగా ఉత్తర్వులను అందజేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి ఆరు వేల మందిని తొలగిస్తున్నట్లు ఇటీవల ఉ త్తర్వులను జారీ చేసింది అందులో డైరెక్టర్ జరీనా పర్వీన్ కూడా ఉన్నారు. ప్రభుత్వం ఒకేసారి 6 వేల మందిని తొలగించడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల మందిని



తొలగిస్తున్నట్టు అట్టహాసంగా ప్రకటనలు కూడా చేసింది. అయితే ఆర్డర్ వచ్చిన ఆయా డిపార్ట్మెంట్ల లో పనిచేసేవారు యధావిధిగా కుర్చీని వదలడం లేదు. ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పలువురు ఉ ద్యోగులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రిటైర్డ్ అయిన వారిని పెట్టుకొని పని చేయించుకోవాల్సిన అవసరం ఏముందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఓల్డ్ సిటీకి చెందిన ఓవర్గ%శీ% పార్టీ పెద్దల అండదండలతో ఈమె ఆరు సంవత్సరాలు రెగ్యులర్ పోస్టులో డైరెక్టర్ గా ఉన్నారని ఆరోపించారు. తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఔట్సోర్సింగ్ పద్ధతితో డైరెక్టర్గా కొనసాగుతుండడంపై వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆమె వల్ల తాము పదోన్నతు లు పొందలేకపోతున్నామని తమ బాధను వెలుగుచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా డా. కడియం కావ్యక్క జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కడియం అభిమానులు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా రఘునాథ పెల్లి మండలం కంచనపల్లి గ్రామంలో వరంగల్





లోకసభ సభ్యులు డాక్టర్ కావ్య పుట్టినరోజు కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడియం కావ్యక్క జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ప్రజలకు సేవా చేయాలనే సంకల్పం తో కడియం ఫౌండేషన్ ను స్థాపించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతున్న కావ్యక్క గారు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని మనసారా ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంచన పెల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ ముదిరాజ్ మత్స్యకారు లపై దౌర్జన్యం చేస్తూ చేపలు పట్టుకొని వని గ్రామస్తులపైన చర్య తీసుకోవాలి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : సిద్దిపేట జిల్లా బొంపల్లి అక్బర్పేట్ మండల్ ఖాజీపూర్ గ్రామ ముదిరాజ్ మత్స్యకారుల పైన గ్రామస్తులు వీడిసి పేరుతో గత 30 సంవత్సరాలుగా దౌర్జ న్యం చేస్తూ చేపలు పట్టకుండా అడ్డు కుంటున్న గ్రామస్తులపైన అధికారులు చర్య తీసుకోవాలని ముదిరాజ్ హక్కు ల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఖాజీపూర్ కు చెందిన కొంత మంది రాజకీయ నాయకులు ముది రాజ్ మత్స్యకారులను గ్రామ బహిష్క రణకు గురి చేస్తూ చేపలు పట్టుకోకుం డా దౌర్జన్యం చేస్తూ 30 సంవత్సరాలు గా గ్రామస్తులు చేపల ఆదాయాన్ని గడిస్తున్నారని ముదిరాజులు మత్స్య కారులు తక్కువ సంఖ్యలో ఉన్నందున ఆ యొక్క గ్రామస్తులు ప్రభుత్వ చట్టాలను చేతిలోకి తీసుకొని ప్రభు త్వం ఏర్పాటు చేసిన కులవృత్తులను తుంగలో తొక్కి ఒక సామాజిక వర్గం పైనే ఒక కుల వృత్తి పైననే దౌర్జన్యంగా డబ్బులు గ్రామస్తులు దండుకోవడం ఇది ఎంతవరకు సమంజసం అని దీనిపైన ఉన్నదా అధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఖాజీపూర్ ముదిరాజులకు మత్స్య శాఖలో సొసైటీ ఏర్పాటు చేసి సభ్యత్వాలు ఇచ్చినప్పటికీ గ్రామస్తులు సుప్రీమ్ గా భావిస్తూ ఇంతటి దారుణా నికి ఒడి కట్టడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాలకి వ్యతిరేకంగా ఆ గ్రామస్తు లు నిర్ణయాలు తీసుకొని చట్టాలను సైతం లెక్కచేయకుండా అక్కడి ముది రాజ్ మచ్చకారులను గ్రామ బహిష్కర ణకు గురిచేసి గ్రామంలో ఎవరు కూడా మాట్లాడకుండా చేయడము బెదిరింపు లకు పాల్పడడం ప్రాణనాష్టం కల్పిస్తా మని చెప్పడము స్వతంత్ర భారతదే శంలో ఇది కరెక్ట్ కాదని తక్షణమే కలెక్టర్ ముదిరాజ్ మత్స్యకారులకు చేపలు పట్టుకొనుటకు అనుమతులు ఇస్తూ ముదిరాజ్ మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర కమిటీల ద్వారా కోరుతున్నామని అలా జరగనియెడల జిల్లాలో మొత్తం 370 సొసైటీలు 30 వేల మత్స్యకారు లు ఉన్నారని అందరినీ ఏకం చేసి చలో కాజీపూర్ చేపట్టి అక్కడి చెరువుకుంటలో ఉన్న చేపలను పట్టి అక్కడి ముదిరాజ్ మత్స్యకారులకు ఇచ్చి అండగా నిలుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ ఆకారం సతయ్య, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు పడిగె ప్రశాంత్,ముదిరాజ్ రాష్ట్ర నాయకులు అరిగే కృష్ణ,కొంతం శ్రవణ్,యాట రాజేష్, గుడిపల్లి వికాస్,కోరబోయిన సుధాకర్, దూలం ముత్యం,గణేష్,రమేష్,నరేశ్, రమేష్,స్వామి తదితర ముదిరాజులు ఉన్నారు.



## ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో పోషణా పక్షం కార్యక్రమం

చిన్నకోడూర్/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ ప్రాజె క్టు ఐసిడిఎస్ సిద్దిపేట జిల్లా వారి ఆధ్వ ర్యంలో చిన్నకోడూర్ మండలం లోని ఇబ్రహీం నగర్ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో పోషణా పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.






ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద పో షకాహారం పట్ల విద్యార్థినులకు అవగా హన కల్పిస్తూ వివరించడం జరిగింది. పోషకాహార లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందు న విద్యార్థినిలు మంచి పోషక విలువ లు ఉన్న చిరుధాన్యాలను తినాలని సూచించారు రక్తహీనతకు గురికాకుం డా పల్లి పట్టీలు అటుకులు బెల్లంతో చేసిన పదార్థాలను విద్యార్థినిలు తీసు కోవాలని సూచించారు పరిశుభ్రతపట్ల అవగాహన కల్పించారు.విద్యార్థినిలకు రక్త పరీక్ష కూడా నిర్వహించడం జరి గింది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద,సూపర్వైజర్ భాగ్యలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ అమరావతి,పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్,మరియు ఉపాధ్యాయుల బృందం ,పంచాయతీ కార్యదర్శి,ఎఎన్ ఎం జోత్స్న రాణి, అంగన్వాడి టీచర్లు మరియు వర్కర్లు, ఆశాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఈఏపిసెట్ ప్రవేశ పరీక్షను పారదర్శకంగా పరీక్షలను నిర్వహించాలి

### డిబిఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్

సికింద్రాబాద్, సాక్ష్యం, ఏప్రిల్ 10: హైదరాబాద్ జె.ఎన్.టి.యు రెక్టార్, ఈ.ఏ.పి.సెట్ (ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మాసి) కో కన్వీనర్ డా. విజయ్ కుమార్ రెడ్డి గారిని డి.బి.ఎస్.ఏ విద్యార్థి సంఘం పక్షాన కలిసి వినతి పత్రం



అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ.. ఈనెల చివరి వారం నుండి ప్రారంభమయ్యే ఈ.ఏ.పి.సెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మాసి) ప్రవేశ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు లేకుండా తగు జాగ్రత్తలు పాటించి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలి డిమాండ్ చేశాడు. డి.బి.ఎస్.ఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టు విజేందర్ మాట్లాడుతూ.. ఈ.ఏ.పి.సెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మాసి) ప్రవేశ పరీక్షలో తప్పిదాలు జరకుండా చూడాలని పిలుపునిచ్చాడు. డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్, డి.బి.ఎస్.ఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టు విజేందర్, అజయ్, కిరణ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తేవడం ప్రారంభం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ జిల్లాలోని సంతోష్ మాత ఆలయ ఆవరణలో గురువారం రోజున



మధ్యాహ్నం కొన్ని సంవత్సరాలుగా జనగామలో ప్రసిద్ధి చెందిన సంతోషిమాత ఆలయం మరియు ఆంజనేయ స్వామి ఆలయం నూతనంగా నిర్వహించిన ఆలయంలోపునరప్రతిష్టాపనకు కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు అర్చక పండితులుఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని నూతన ఆలయానికి తీసుకెళ్లి పెట్టడం జరిగింది. ఈరోజు మాల ధారణ చేసిన భక్తులు ఆంజనేయ స్వాములు అందరూ స్వాములు కలిసి మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

## హనుమత్ జయంతి: వైన్ షాపుల మూత

హైదరాబాద్,ఏప్రిల్10 : హనుమాన్ జయంతి సందర్భంగా మద్యం షాపులు మూతపడ నున్నాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని వైన్స్‌ను బంద్ చేయాలని పోలీస్ కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ ఉదయం 6గంటల వరకు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు-, వైన్స్ షాపులను మూసివేయాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిష్టర్డ్ క్లబ్‌లకు దీని నుంచి మినహాయింపు ఉంది. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి షాపులను మూపివేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు హేయమైన చర్య

### -రాష్ట్రవ్యాప్తంగా డీజెఎఫ్ నిరాహార దీక్షలు చేపట్టాలి
### - డీజేఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి

పెద్దపల్లి, సాక్ష్యం న్యూస్ : జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడాన్ని







నిరసిస్తూ డీజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలను చేపడుతున్నట్లు డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఈరోజు పెద్దపల్లి జిల్లా డీజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్షకు కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నిరాహార దీక్షను ప్రారంభించారు. పెద్దపెల్లి జిల్లా డీజేఎఫ్ అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ అధ్యక్షతన చేపట్టిన ఈ నిరాహార దీక్ష సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఇలాంటి నిరాహార దీక్షలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయా జిల్లాల నాయకులకు పిలుపునిచ్చారు. నిరాహార దీక్షకు విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో50 శాతం ఫీజును మినహాయింపు ఇవ్వాలని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న నిరుద్యోగ జర్నలిస్టులకు నెలకు 15 వేల రూపాయల గౌరవ వేతనాన్ని ఇవ్వాలని, జర్నలిస్టులపై బనాయిస్తున్న అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా, ప్రమాద బీమా తోపాటు, 10 లక్షల రూ.వరకు వైద్యం కొరకు రియంబర్స్మెంట్ ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞాన పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ దీక్షలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు కోల శ్రీనివాస్, పలువురు రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా నాయకులు, రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ నాయకులు, మహిళా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ఎంపిఏటిలో వృద్ధులకు ప్రత్యేకమైన స్పెషాలిటీ

సికింద్రాబాద్, సాక్ష్యం, ఏప్రిల్ 10: హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ , స్ట్రీట్ నం.1 లో హెూమియో వైద్య పితామహుడు డా.హనిమన్ జయంతిని



పురస్కరించుకొని వృద్ధులకొరకు ప్రత్యేక ఔట్ పేషెంట్ స్పెషాలిటీని ప్రముఖ జర్నలిస్టు , తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.జితేందర్ రావు తనుగుల చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా డా.శామ్యూల్ హానిమన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.వృద్ధుల స్పెషాలిటీలో సేవలు అందించడానికి సీనియర్ హెూమియోపతి వైద్యుడు డా.జి. దుర్గాప్రసాద్ రావు ప్రతి రెండు మరియు నాలుగవ గురువారం సాయంత్రం 4 గం. నుండి 5 గం. వరకు అందుబాటులో ఉంటారని మెడికల్ డైరెక్టర్ డా.కె.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ ఇన్ హెూమియోపతి క్లినికల్ డైరెక్టర్ డా. వేణుగోపాల్ గౌరి , డా. ముస్కాన్ అగర్వాల్ , డా.ఆదిత్య ,డా. సి.ప్రగతి , ఇంటర్న్ డా.క్రిస్తా , డా. బ్యూల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు, కక్షసాధింపులు

### నత్తనడకన ఎస్ఆర్డీపీ పథకం పనులు
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్10(సాక్ష్యం): ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ద దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## నైతిక విలువుల గురించి మాట్లాడితే ఉలిక్కిపాటు

### ఎమ్మెల్యే సంజయ్‌పై జీవన్ రెడ్డి కామెంట్స్

జగిత్యాల,ఏప్రిల్10(సాక్ష్యం): రాజ్యాంగ నైతిక విలువల గురించి తన అభిప్రాయాలు వెల్లడించగానే, ఎమ్మెల్యే సంజయ్ ఉలిక్కి పడటం ఆశ్చర్యంగా ఉందని మాజీఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మా తాతలూ, తండ్రులూ కాంగ్రెస్‌లో ఉండేవారు అంటూ చెప్పేవారు. కానీ మీకు అనుకూలంగా పరిస్థితులు లేకపోతే తిరుగుబాటు చేసి పార్టీకి వ్యతిరేకంగా నడవడం నిజమైన సిద్ధాంతమా? అంటూ ప్రశ్నించారు. చొక్కారావు గారు కాంగ్రెస్‌ను వీడి కరీంనగర్ నుంచి జనతా పార్టీ తరఫున పోటీ చేశారు. ఇప్పుడు మీకు అవకాశమైతే కాంగ్రెస్, లేదంటే మరో పార్టీ...ఇదేనా రాజకీయం అని నిలదీశారు.

ఎమర్జెన్సీ సమయంలోనూ కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా నిలిచిన కొద్దిమందిలో తానొకడినని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 14 పంచాయతీ సమితుల్లో 13 మంది అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరినా, తాను ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తన విధానం పాటించానని తెలిపారు. టీడీపీలో రామారావుతో విభేదించి మంత్రి పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాను. పార్టీ ఆదేశాల మేరకు 2008లోనే కేసీఆర్‌పై ఎంపీగా పోటీ చేశాను.

2014లో ఉమ్మడి కరీంనగర్ నుంచి ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేశారు. ప్రతిపక్ష అభ్యర్థిగా ఉన్నా, జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారు. వారి రుణం నేను జీవితాంతం మరిచిపోలేనని చెప్పారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే నా ధ్యేయం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కావాలని జీవన్ రెడ్డి అన్నారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం


మొదటిపేజీ తరువాయి..



మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదురుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే భారీ వర్షం ధాటికి పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడ్డాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. సంగారెడ్డి జిల్లాలో ఓ కళాశాల విద్యార్థి పిడుగుపాటు-కు మరణించాడు. కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన సంతోష్ కాలేజీకి వెళ్లి వస్తుండగా.. భారీ వర్షం పడటంతో చెట్టు- కిందకు వెళ్లాడు. చెట్టు- కింద ఉన్న సమయంలో పిడుగుపడి సంతోష్ మృతి చెందాడు. మరోవైపు నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఆములూరులో చిన్న రాములు అనే వ్యక్తి పిడుగుపాటు-కు మృతి చెందాడు. పొలంలో గొర్రెలు కాస్తుండగా.. పిడుగుపడటంతో రాములు మరణించాడు.

# కానిస్టేబుల్ పోస్టులకు ఎట్టకేలకు మోక్షం

మొదటిపేజీ తరువాయి..



తప్పుగా ఉన్నాయని పలువురు అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ప్రిలిమినరీ కీని నిపుణుల కమిటీకి ప్రతిపాదించి దాని సిఫార్సుల ఆధారంగా 2023 మే 30న తుది ఆన్సర్ కీ విడుదల చేసింది. అయితే కొందరు అభ్యర్థులు దాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ పిటిషన్లపై విచారించి నాలుగు ప్రశ్నలను తొలగించాలని ఆదేశించింది. దీంతో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆ తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. అది ఏకసభ్య ధర్మాసనం తీర్పును పక్కనపెట్టి.. మొత్తం 12 ప్రశ్నలను ఉస్మానియా యూనివర్సిటీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సంయుక్తంగా ఏర్పాటు చేసే స్వతంత్ర నిపుణుల కమిటీకి నివేదించాలని 2024 జనవరి 1న ఆదేశించింది. నాలుగు వారాల్లోపు కమిటీ పరిశీలించి రిక్రూట్‌మెంట్ బోర్డుకు సిఫార్సు చేయాలని, అలాగే నియామకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2024 జనవరి 24న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ నియామకాలు చేపడితే తుది తీర్పునకు లోబడి ఉంటాయని పేర్కొంటూ సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరి 2న మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తాజాగా ఆ పిటిషన్‌పై విచారణ జరిగిన సుప్రీంకోర్టు ధర్మాసనం బోర్డు తీరును తప్పుబట్టింది. హైకోర్టు తీర్పు ప్రకారం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి రెండునెలల్లో మొత్తం నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే ఇప్పటికే పూర్తైన 15,474 మంది అభ్యర్థుల నియామకాలను డిస్టర్బ్ చేయకుండా మిగిలిన 854 పోస్టుల నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ ఎస్ఎల్‌పీని రద్దు చేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కలిపోయిన విజయ కిరాణం




* యజమాని బోల్ల అశోక్ ని పరామర్శించిన మంత్రి సీతక్క
* కిరాణా సామాను మంటల్లో కాలిపోయి ఆర్థికంగా నష్టపోయిన బోల్ల అశోక్ ని ఆదుకుంటాం.

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14 (సాక్ష్యం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పసర గ్రామానికి చెందిన బోల్ల అశోక్ విజయ కిరాణాషాపు విద్యుదాఘాతంతో వెలువడిన మంటల్లో కాలిపోయి సుమారుగా 9 లక్షలకు పైగా నష్టపోగా అట్టి కిరాణాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క మంటల్లో కాలిపోయిన విజయ కిరాణాన్ని చూసి చలించిపోయి బోల్ల అశోక్ కి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి తో పాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ

**హైదరాబాద్,సాక్ష్యంన్యూస్:** నల్లగొండ పట్టణానికి చెందిన మురారి శెట్టి రుత్విక్ మని సాయి జేఈఈ మెయిన్స్ 2025 మొదటి సెషన్ ఫలితాలలో 99.97 పర్సంటేజ్ సాధించి ప్రతిభ కనబరిచాడు హైదరాబాదులోని నారాయణ కళాశాలలో అభ్యసించాడు ఇతని తల్లిదండ్రులు ఎం శ్రీనివాస్ రాధాకుమారి ప్రభుత్వ టీచర్స్ గా పనిచేయుచున్నారు త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్లో అత్యున్నతమైన ర్యాంకు సాధించాలని కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు

# ఘనంగా దర్బారు సేవ, దోపోత్సవం



ముత్యాభరణ అలంకరణలో వెంకటేశ్వర స్వామి దర్శనం..



**దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 14** మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి స్వామివారి దర్బారు సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవం జరిగిన మరుసటి రోజు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే స్వామివారిని గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన శేష వాహనంపై దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారిని మళ్లీ గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారు ముత్యాభరణ అలంకరణలో దేవస్థానం పురవీధుల గుండా శేష వాహనంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. అలాగే దేవస్థానంలో స్వామివారి దోపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గర్భగుడి నుండి మెట్ల మార్గం గుండా అశ్వవాహనంపై తేరు మైదానానికి తీసుకువచ్చారు. అనంతరం అక్కడ దోపోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. అలాగే స్వామివారి సుదర్శన పెరుమాళ్ళకు శ్రీ చక్రస్నానం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సుదర్శన పెరుమాళ్ళను దేవస్థానం నుండి ఊరేగింపుగా హనుమద్దాసుల కోనేరు వరకు తీసుకువచ్చారు. అనంతరం అక్కడ పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ. శ్రీనివాస్ రాజు, ప్రధాన పూజారులు రాజేష్ల నరసింహయ్య పాలక మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతోపాటు దేవస్థానం సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలస్యం.. అమృతం!

మెనోపాజ్ ఆలస్యమయ్యే మహిళల్లో.. గుండెజబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఇలాంటివారి రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయని, దాంతో వారిలో గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుందని కొలరాడో బౌల్డర్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వే వెల్లడించింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్ సర్క్యులేషన్ రీసెర్చ్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం.. అనేక విషయాలను వెల్లడించింది. 55 ఏళ్ల వయసులో, ఆ తర్వాత రుతుచక్రం ఆగిపోయిన మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం తగ్గుతుందని తేల్చి చెబుతున్నది. మెనోపాజ్ ఆలస్యంగా ప్రారంభం కావడం వల్ల అనేక శారీరక ప్రయోజనాలు అందుతాయని పరిశోధకులు గుర్తించారు.ఈ సర్వేలో భాగంగా పలువురు మహిళల వాస్కులర్ ఆరోగ్యాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా పలు కొత్త విషయాలను కనుగొన్నారు. మిగతావారితో పోలిస్తే.. రుతుక్రమం ఆగిపోయిన మహిళల ధమనుల పనితీరు బాగున్నట్టు చెప్పారు. వయసు పెరిగేకొద్దీ మహిళల శరీరంలో.. నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి పెరుగుతుందనీ, ఇది రక్తనాళాలు విస్తరించడానికి సహాయపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. రక్తనాళాలు గట్టిపడకుండా నిరోధిస్తుందని వెల్లడించారు. సాధారణంగా మహిళల్లో 45 నుంచి 55 ఏళ్ల మధ్యలో రుతుచక్రం ఆగిపోతుంది. అలాకాకుండా.. 55 ఏళ్ల తర్వాత మెనోపాజ్‌కు గురైన వారిలో.. 10% మందికి గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది. వారి ఆరోగ్యం కూడా మెరుగుపడే అవకాశం ఉన్నదని పరిశోధకులు చెబుతున్నారు.

# అధిక బరువును తగ్గించే జీలకర్ర, అల్లం నీళ్లు..



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది నానా తంటాలు పడుతుంటారు. అందులో భాగంగానే డైట్ పాటించడంతోపాటు వ్యాయామం కూడా చేస్తుంటారు. అయితే శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గాలంటే అందుకు పలు ఆహారాలు కూడా ఎంతో ఉపయోగపడతాయి. వాటిల్లో జీలకర్ర, అల్లం టీ ఒకటని చెప్పవచ్చు. జీలకర్ర, అల్లం వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ రెండింటి కాంబినేషన్ అధిక బరువును తగ్గిస్తుంది. శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. జీలకర్ర, అల్లం నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేదం సైతం చెబుతోంది. ఇది అత్యుత్తమ ఫ్యాట్ బర్నింగ్ డ్రింక్ అని పోషకాహార నిపుణులు కూడా చెబుతున్నారు. ఈ డ్రింక్ వల్ల ఎన్నో వ్యాధులు సైతం నయం అవుతాయని కూడా అంటున్నారు.

**కొవ్వు చేరదు..**

జీలకర్ర, అల్లం నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణాశయ ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. అల్లం వల్ల థర్మోజెనెసిస్ అనే ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీంతో శరీరంలో వేడి పుడుతుంది. అందువల్ల ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీలకర్ర, అల్లం రెండూ కూడా జీర్ణ వ్యవస్థ పనితీరుకు ఎంతో సహాయం చేస్తాయి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో జీర్ణాశయంలో ఆమ్లత్వం తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది.

**ఆకలి నియంత్రణలో..**

అల్లంలో ఆకలిని నియంత్రించే గుణాలు ఉంటాయి. జీలకర్ర వల్ల కూడా ఆకలికి సంబంధించిన హార్మోన్లు నియంత్రించబడతాయి. అందువల్ల జీలకర్ర, అల్లం నీళ్లను సేవిస్తుంటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర, అల్లం నీళ్ల మిశ్రమం సహజసిద్ధమైన డైయురెటిక్‌గా పనిచేస్తుంది. అందువల్ల శరీరంలో అధికంగా ఉన్న నీరు మూత్రం ద్వారా బయటకు పోతుంది. పాదాల వాపులు తగ్గుతాయి. జీలకర్ర మన శరీరంలో చేరిన వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపడంలో సహాయం చేస్తుంది. అల్లం వల్ల జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. దీంతో పొట్ట లైట్‌గా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది.

**లివర్ క్లీనింగ్‌కు..**

జీలకర్ర, అల్లం రెండింటిలోనూ డిటాక్సిఫయింగ్ గుణాలు ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో లివర్ క్లీన్ అవుతుంది. లివర్‌లో ఉన్న కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడంలో ఈ మిశ్రమం సహాయం చేస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీలకర్ర వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులు సులభంగా జీర్ణం అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ఇతర పోషకాలను శరీరం శోషించుకునేందుకు అల్లం సహాయ పడుతుంది. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా చూసుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది. ఇలా జీలకర్ర, అల్లం నీళ్లు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. కనుక ఈ నీళ్లను రోజూ ఒకసారి ఉదయం తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది





ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. చాలామంది రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలుమేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..అవిసె గింజలుగుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి.అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి.రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

# బొడ్డులో ఆముదం వేయడం వల్ల ఏం జరుగుతుందో తెలుసా..?

పూర్వం రోజుల్లో మన పెద్దలు ఆముదాన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. దీన్ని వంటల్లో వాడడంతోపాటు ఆరోగ్యం కోసం కూడా ఉపయోగించే వారు. ఆముదంతో శరీరాన్ని మసాజ్ చేసి కాసేపు ఆగి స్నానం చేసేవారు. అప్పట్లో చిన్నారులకు కూడా ఆముదంతో మర్దనా చేసేవారు. ఆముదాన్ని జుట్టుకు కూడా ఎక్కువగా రాసుకు నేవారు. అందుకనే అప్పట్లో వారికి అసలు జుట్టు సమస్యలు ఉండేవి కావు. అయితే మీకు తెలుసా.. ఆముదాన్ని బొడ్డులో వేసు కుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఇప్పటికీ ఈ పద్ధతిని ప్రపంచ వ్యాప్తంగా పలు జాతు లకు చెందిన వారు ఉపయోగిస్తుంటారు. ఆముదాన్ని బొడ్డులో వేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆరో గ్య నిపుణులు అంటున్నారు. అనేక రోగాలకు ఇది ఔషధంగా పనిచేస్తుందని వారు అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..:** మన శరీరంలో నాభి (బొడ్డు)ని కేంద్ర స్థానంగా చెబుతారు. బొడ్డు నుంచి అనేక నాడులు శరీరంలోని అన్ని అవయవాలకు అనుసంధానం అయి ఉంటాయి. ఈ క్రమంలో బొడ్డులో ఆముదం వేస్తే దాన్ని నాడులు గ్రహించి అవయవాలకు చేరవేస్తాయి. దీని వల్ల అవయవాలకు మేలు జరుగుతుంది. అవయవాలు ఉత్తేజం చెందుతాయి. యాక్టివ్‌గా పనిచేస్తాయి. అందుకనే బొడ్డులో ఆముదాన్ని వేయమని అనేక రకాల వైద్య విధానాల్లోనూ చెబుతుంటారు. ఈ విధంగా చేస్తే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. ఆముదంలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నూనెను బొడ్డులో వేస్తే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. విరేచనం సాఫీగా జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్తి సమస్యల నుంచి బయట పడవచ్చు.






# అహో.. బోహో!

ఈతరం అతివలను ఆకర్షించేలా కొత్తకొత్త డిజైనర్ నగలు వస్తూనే ఉన్నాయి. ఆధునిక హంగులతో ఎన్ని ఆభరణాలు రూపుదిద్దుకుంటున్నా ప్రాచీన నగల ప్రాధాన్యతే వేరు! సంప్రదాయాన్ని మేళవించుకున్న నయా నగలకు అంతకంతకూ డిమాండ్ పెరుగుతూనే ఉంది. అలాంటి ట్రెడిషనల్ నగల్లో ఒకటి బోహో జువెలరీ. బోహీమియన్ జీవనశైలి నుంచి ఉద్భవించిన బోహో ఆభరణాల విశేషాలేంటో తెలుసుకుందాం..19వ శతాబ్దిలో పారిస్ వీధుల్లో పుట్టిన కల్చర్ బోహీమియన్. ప్రకృతి ప్రసాదించే సహజ వనరుల నుంచి రూపొందించిన ఆభణాలు ధరిస్తుండేవారు. కలప, పూసలు, పెంకులు, ఈకలు, రాళ్లు, ఇతర లోహాలతో తయారుచేసిన నగలు ఇష్టంగా వేసుకునేవారు. అవే బోహో జువెలరీగా ప్రాచుర్యం పొందాయి. ఇప్పుడు అవే.. సరికొత్త డిజైన్లలో మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి.లేయర్డ్ నెక్లెస్‌లు, స్టాకింగ్ బ్రేస్‌లెట్లు, పెద్ద సైజు చెవిపోగులు వీటిలో ప్రధానంగా ఆకట్టుకుంటున్నాయి. పగడాలు, గవ్వలు, ఎంబ్రాయిడరీ జోడించిన నగలు మరింత ఆకర్షణీయంగా అలరిస్తున్నాయి. పువ్వులు, ఆకులు, సూర్యచంద్రులు, నక్షత్రాలు, ఖగోళ వింతలూ అన్నీ పొందికగా కుదురుకొని ఉన్న బోహో నగలను చూడగానే 'అహో!' అనాల్సిందే! వీటిలో భారీ కంఠాభరణాలు, పెండెంట్లు, ఉంగరాలూ ఉన్నాయి. సముద్రంలో దొరికే ఆల్చిప్పలు, గవ్వలతో రూపొందినవి బీచ్‌వేర్ నగలుగా ట్రెండ్ సెట్ చేస్తున్నాయి.


ఎకోఫ్రెండ్లీ నగలుగా మంచి పేరు మూటగట్టుకున్న బోహో జువెలరీని మీరూ ఓసారి ట్రై చేయండి.



# వరం.. శాపంలా!

మహిళా శ్రామిక శక్తిని పెంచేందుకు తీసుకొస్తున్న కొన్ని చట్టాలు.. ఆడవాళ్లకు అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వాల సూచనలు, కోర్టుల తీర్పులను చిన్నతరహా సంస్థలు బుట్టదాఖలు చేస్తున్నాయి. ఫలితంగా, మహిళా ఉద్యోగులకు వరంలా ఉండాల్సిన చట్టాలు.. వారి ఉద్యోగాలకే ఎసరు పెడుతున్నాయి. ముఖ్యంగా.. 26 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్న తీర్పు.. మహిళా ఉద్యోగులకు శాపంగానే మారుతున్నది. బ్లూ కాలర్ జాబ్స్ ప్లాట్‌ఫామ్ 'టీమ్‌లీజ్' నిర్వహించిన పరిశోధన.. ఈ విషయాలను వెల్లడించింది.మనదేశంలో ప్రసూతి ప్రయోజన చట్టాన్ని 2017లో సవరించారు. సంస్థ యజమాని చెల్లించే ప్రసూతి సెలవులను.. 12 వారాల నుంచి 26 వారాలకు పెంచారు. అయితే, ఈ తీర్పు తర్వాత దేశంలో చిన్నసంస్థల నుంచి మహిళలకు ఇంటర్వ్యూ కాల్స్ వచ్చే అవకాశం 22 శాతం తగ్గిందని సదరు పరిశోధన తేల్చింది.ఈ సర్వేలో భాగంగా దేశంలోని 7,103 కంపెనీలలో.. 11,408 మంది పూర్తిస్థాయి ఉద్యోగుల డేటాతోపాటు 6,76,797 మంది సమర్పించిన ఉద్యోగ దరఖాస్తుల నుంచి వివరాలు సేకరించారు. ప్రసూతి ప్రయోజన (సవరణ) చట్టం – 2017 ఆమోదించడానికి 17 నెలల ముందు, చట్టం అమలైన 19 నెలల తర్వాత కాలానికి చెందిన డేటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ సందర్భంగా చిన్నతరహా సంస్థల నుంచి మహిళలు ఇంటర్వ్యూ కాల్స్ అందుకునే అవకాశం.. 22 శాతం తగ్గిందని తేల్చారు. అయితే, ఈ విషయంలో చిన్నతరహా సంస్థల వాదనలు వేరుగా ఉన్నాయి.మహిళలకు అధిక మొత్తంలో ప్రసూతి ప్రయోజనాలు కల్పించడం.. తమకు ఆర్థికంగా ఇబ్బంది కలిగిస్తున్నదని ఆయా సంస్థలు వాపోతున్నాయి. అదే సమయంలో.. పదివేల కంటే ఎక్కువమంది ఉద్యోగులున్న పెద్దపెద్ద కంపెనీల్లో మాత్రం ఎలాంటి ప్రతికూల ప్రభావాలు కనిపించలేదట. ఈ సంస్థలు ఎక్కువ మానవ వనరులను ఉండట కలిగి ఉండటం వల్ల.. ప్రసూతి సెలవులను అందించడానికి ఎలాంటి ఇబ్బందిపడటం లేదని తేలింది. ఏదేమైనా.. మహిళలను ఇలా ఉద్యోగాలకు దూరం చేయడం.. వారిపై వివక్ష చూపడమేనని పరిశోధకులు అంటున్నారు.

# రిఫ్రాక్షన్ మాయ..



గాజు సీసాల వెనక ఉండే వస్తువులు వంగినట్టుగా, తలకిందులుగా కనిపించడం గమనించే ఉంటారు. అలా కనిపించడాన్ని 'రిఫ్రాక్షన్' అంటారు. కొంచెం క్రియేటివిటీని ఉపయోగించి ఆ వస్తువులను కెమెరాలతో బంధించడమే.. 'రిఫ్రాక్షన్ ఫొటోగ్రఫీ'. ఇందులో మన సబ్జెక్టు తిప్పినట్టు, పెద్దవిగా కనిపిస్తాయి. ఫొటోలను సరికొత్తగా చూపిస్తాయి. మరి.. రిఫ్రాక్షన్ ఫొటోగ్రఫీతో ఎలా మాయ చేయవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం నిత్యం ఉపయోగించే గాజు గ్లాసులు, అద్దాలు, ఐస్ క్యూబ్స్, నీటి బిందువులతో రిఫ్రాక్షన్ ఫొటోగ్రఫీని ట్రై చేయొచ్చు. ఇంకేమైనా అడ్వాన్స్‌డ్‌గా ప్రయత్నించాలని అనుకుంటే.. అక్రిలిక్ బాల్స్, ప్రిజమ్స్ వాడొచ్చు. ఇవి ఆన్‌లైన్ మార్కెట్‌లో ఈజీగానే దొరుకుతాయి.

ఎలా తీయాలి?

1. మొదటగా రిఫ్రాక్షన్ కోసం ఏదైనా ఒక వస్తువును ఎంచుకోండి. అవి ఐస్ క్యూబ్స్, నీటి బిందువులు, అద్దాలు, సీసాలు, లెన్స్ బాల్స్ లాంటివి ఏవైనా కావచ్చు.
2. ఇప్పుడొస్తున్న చాలా స్మార్ట్‌ఫోన్లు మాక్రో మోడ్‌ను కలిగి ఉంటున్నాయి. ఈ మాక్రో మోడ్.. మీ సబ్జెక్టుని డిటైల్డ్‌గా ఫొటో తీయటానికి వీలు కల్పిస్తుంది. మొదటగా మీ ఫోన్ కెమెరాలో మాక్రో మోడ్‌ని ఆక్టివేట్ చేయండి. తర్వాత మీ రిఫ్రాక్షన్ ఆబ్జెక్ట్ గుండా.. మీ సబ్జెక్ట్ (వ్యక్తి లేదా వస్తువు)ను కంపోజ్ చేసుకోండి. ఒకవేళ మీ స్మార్ట్‌ఫోన్‌లో మాక్రో మోడ్ లేకపోయినా, మీ ఫొటోకి కావలసిన సపోర్ట్ ఇవ్వలేక పోయినా.. ఎక్స్‌టర్నల్ మాక్రో లెన్స్‌ని కూడా వాడొచ్చు. స్మార్ట్‌ఫోన్ల కోసం ప్రత్యేకంగా తయారవుతున్న మాక్రో లెన్స్‌లు.. ఆన్‌లైన్ మార్కెట్లలో దొరుకుతాయి.
3. మీ సబ్జెక్ట్‌ని ఏదైనా ఒక ఆసక్తికరమైన బ్యాక్‌గ్రౌండ్ (ఎత్తయిన భవనాలు/ సూర్యాస్తమయం/ రంగురంగుల వస్తువు) ముందు ఉంచండి. మీ రిఫ్రాక్షన్ సబ్జెక్ట్ నుంచి బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న భవనాలు లేదా సూర్యాస్తమయాన్ని ఫొటో తీయండి. ఫొటోల్లో డిస్టోర్షన్ ఎఫెక్ట్ కనిపించేందుకు మీ కెమెరాను రిఫ్రాక్షన్ సబెక్టుకు దగ్గరగా ఉంచి ఫొటో తీయండి. మంచి ఎఫెక్ట్ కోసం వేరే వేరే యాంగిల్స్‌లో ట్రై చేయండి.
4. మీ రిఫ్రాక్షన్ ఆబ్జెక్ట్ మరింత షార్ప్‌గా రావడానికి ఎక్స్‌పోజర్‌ని అడ్జస్ట్ చేసుకోండి. బ్యాక్‌గ్రౌండ్‌ను బ్లర్ చేయడానికి వీలైతే పోర్ట్రెయిట్ మోడ్‌ను వాడండి. ఫ్రేమ్‌ని కరెక్ట్‌గా బ్యాలన్స్ చేయడానికి మీ ఫోన్ కెమెరాలోని గ్రిడ్ లైన్స్ వాడండి.
5. మీరు తీసిన ఫొటోలను స్నాప్‌సీడ్, యాడోబ్ లైట్ రూమ్ లాంటి యాప్స్‌తో పోస్ట్ ప్రాసెసింగ్ చేయండి. ఏవైనా కరెక్షన్లు ఉంటే చేసుకోండి. ఇంకా ఏమైనా ఆర్టిస్టిక్ ఫిల్టర్లు అప్లయి చేయడానికి వాస్కో లాంటి యాప్స్ వాడొచ్చు.

# గ్వాషా..బ్యూటీ తమాషా!



అందంగా కనిపించాలంటే చర్మ ఆరోగ్యంతోపాటు, ముఖాకృతీ ముఖ్యమే. అయితే వయసు పెరిగేకొద్దీ రకరకాల కారణాల వల్ల అది మార్పులకు లోనవుతుంటుంది. గీతలు, ముడతలు పడుతుంటాయి. వాటి నుంచి ఉపశమనం పొందడంతోపాటు, చక్కని ముఖాకృతి కోసం అంటూ ఇటీవల బ్యూటీ బజార్లో ఓ కొత్త సౌందర్య సాధనం హల్‌చల్ చేస్తున్నది. అదే 'గ్వాషా స్టోన్'. హృదయాకారంలో ఉండే ఉపరత్నాల జాతికి చెందిన రాయి ఇది. జేడ్, క్వార్ట్, అమెథిస్ట్ లాంటి రాళ్లు వీటిలో ఉంటాయి. ఈ తరహా రాళ్లకు కొన్ని రుగ్మతల నుంచి స్వస్థపరిచే గుణం ఉంటుందని నమ్ముతారు. చైనా సంప్రదాయ వైద్య విధానంలో ఈ రాయి భాగంగా ఉండేది. బిగుసుకుపోయిన కండరాలను రిలాక్స్ చేసేందుకు, నొప్పుల్ని తగ్గించేందుకు దీన్ని వాడేవారు. ఆ కాలం నుంచే ఇది సౌందర్య సాధనంగానూ ఉంది.హృదయాకారంలో ఉండే ఈ రాయిని ముఖం, మెడ ప్రాంతాలను మసాజ్ చేసేందుకు వాడుతున్నారు. ముక్కు, చెంపలు, దవడ, నుదురులాంటి చోట్ల ప్రత్యేక పద్ధతుల్లో దీనితో మర్దనా చేస్తారు. వివిధ కోణాల్లో ఉపయోగించేలా దీని ఆకృతి ఉంటుంది. ఇలా మర్దనా చేయడం వల్ల రక్త ప్రసరణ బాగా జరిగి చర్మం అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. ముడతలు తగ్గి చర్మం కాంతిమంతంగా, బిగుతుగా తయారవుతుందట. కళ్లకింద వలయాలు, ఉబ్బినట్టు కనిపించడంలాంటి వాటి మీదా ప్రభావం చూపుతుంది. మొత్తంగా సరికొత్త యాంటీ ఏజెనింగ్ టూల్‌గా గ్వాషా మారిందన్న మాట. దీన్ని ఎలా వాడాలన్న దానిమీదా యూట్యూబ్‌లో వీడియోలు చాలానే ఉన్నాయి. వాటినే ఇప్పుడు అమ్మాయిలు తెగ వెతికేస్తున్నారట.

# నయా.. నియో!




ఆన్‌లైన్ షాపింగ్ ముచ్చట పరిచయమైంది మొదలు.. హాట్ డీల్స్‌పైనే అందరి చూపు. రోజూ ఏమేం డీల్స్ ఉన్నాయో చెక్ చేస్తుంటాం. నచ్చితే చాలు.. ఆర్డర్ పెట్టేస్తుంటాం. అలాంటి డీల్ ఒకటి పోకో స్మార్ట్‌ఫోన్‌పై ఉంది. స్మార్ట్‌ఫోన్ కొనాలని చూస్తున్నారా? అయితే, ఆ డీల్ మీ కోసమే!నియో మోడల్ 8జీబీ ర్యామ్+ 128జీబీ స్టోరేజ్ వేరియంట్‌ను మొదట్లో 19,999కి విడుదల చేశారు. కానీ, ఇప్పుడు 11,999కే అందుబాటులో ఉంది. అంటే నేరుగా 4,000 తగ్గింపు. ఎస్‌బిఐక్రెడిట్ కార్డ్ వినియోగదారులకు అదనంగా 1,000 తక్షణ తగ్గింపు ఉంది. ఇంకా కావాలంటే పాత ఫోన్‌ను మార్పిడి చేస్తే, అదనంగా 11,300 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ పొందవచ్చు. ఇక ఫోన్ ఫీచర్స్ విషయానికొస్తే.. డిస్‌ప్లే పరిమాణం 6.67-అంగుళాల ఫుల్ హెచ్‌డి+ ఆమ్‌లోయిడ్ 120హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్. హై-స్పీడ్ పనితీరుకోసం మీడియాటెక్ డైమెండ్‌సిటీ 6080 ప్రాసెసర్‌ని వాడారు. కెమెరా సామర్థ్యం.. 108ఎంపీ ప్రైమరీ కెమెరా, 16ఎంపీ ఫ్రంట్ కెమెరా. 5000ఎంఏహెచ్ బ్యాటరీ. 33డబ్ల్యు ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం ఉంది. హారిజాన్ బ్లూ, ఆస్ట్రల్ బ్లాక్, మార్షియన్ ఆరెంజ్ రంగుల్లో దొరుకుతుంది.

**మ్యూజిక్ + లైట్ షో!**

చిన్న హాలీడే వెకేషన్ దొరికితే చాలు.. టీన్స్ మాత్రమే కాదు.. ఫ్యామిలీస్ కూడా జాయ్‌ఫుల్ మూడ్‌లోకి వచ్చేస్తున్నారు. మ్యూజిక్ మస్తీ చేస్తుంటారు. అలాంటి మ్యూజిక్ లవర్స్ కోసం మర్చిపోలేని అనుభూతిని అందించేందుకు పేబుల్ వైబ్ స్పీకర్ రెడీగా ఉంది. ఇది మార్కెట్‌లో తనదైన ముద్ర వేస్తూ.. ట్రెండింగ్‌గా నిలుస్తున్నది. 18డబ్ల్యూ డీప్ బాస్ సౌండ్‌తో పాటలు వింటూ ప్రతి బీట్‌ను ఆస్వాదించేలా దీన్ని రూపొందించారు. దీంట్లో మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆర్‌జిబీ ఎల్‌ఇడి లైట్ షో! మ్యూజిక్ ట్రాక్స్ ప్లే చేస్తూనే.. మీరు ఉన్న చోటును మినీ డిస్కోటెక్‌గా మార్చేస్తుంది. అంటే.. మీ జోష్‌ని మరింత కలర్‌ఫుల్‌గా మార్చేస్తుంది.

స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌తో సులభంగా కనెక్ట్ చేసుకోవచ్చు. బ్లూటూత్ మోడ్‌లోనే కాకుండా.. ఆక్స్ కేబుల్‌తో కూడా మ్యూజిక్ ట్రాక్స్ ప్లే చేయవచ్చు. వాయిస్ అసిస్టెంట్ సపోర్ట్ కూడా ఉంది. దీన్ని ఒకసారి చార్జ్ చేస్తే సుమారు 5 గంటల వరకు ప్లే టైమ్ అందిస్తుంది. ప్రస్తుతం పేబుల్‌వైబ్ భారీ డిస్కౌంట్‌తో కేవలం 2,299కే అందుబాటులో ఉంది. దీని అసలు ధర 9,999. అధికారిక సైట్ నుంచి కొనుగోలు చేస్తే కూపన్‌తో మరికొంత డిస్కౌంట్ పొందొచ్చు.

**బడ్జెట్‌లోనే.. భారీ ఫీచర్లు!**

కచ్చితంగా స్మార్ట్‌ఫోనే వాడాలి.. కానీ, ధర మాత్రం బడ్జెట్‌లోనే ఉండాలి!! మధ్యతరగతి కుటుంబాల్లో ఎక్కువగా వినిపించే డైలాగ్ ఇది. అందుకే ఫోన్ తయారీ సంస్థలు కూడా ప్రీమియం ఫోన్లతోపాటు బడ్జెట్ ఫ్రెండ్లీ మొబైల్స్ కూడా అందిస్తున్నాయి. ఇన్ఫినిక్స్ సంస్థ కూడా ఇదే సెగ్మెంట్‌లో తనదైన ముద్ర వేస్తున్నది. అలాంటి ఒక ఆకర్షణీయమైన మోడల్‌ను తాజాగా దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. కేవలం రూ.6,699కే భారీ స్క్రీన్, డ్యూయల్ స్పీకర్లు, పవర్‌ఫుల్ బ్యాటరీ వంటి ప్రీమియం ఫీచర్లను అందిస్తున్నది. ఫిబ్రవరి 4 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేయొచ్చు.ఈ ఫోన్ బడ్జెట్ సెగ్మెంట్‌లో బెస్ట్ చాయిస్‌గా నిలవనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫీచర్ల విషయానికి వస్తే 6.7 అంగుళాల హెచ్‌డి+ డిస్‌ప్లే, 90హెచ్ రిఫ్రెష్ రేట్‌తో స్మూత్ విజువల్స్‌ను అందిస్తుంది. 5000ఎంఏహెచ్ బ్యాటరీతో ఫోన్‌ని రోజంతా వాడొచ్చు. 13ఎంపి బ్యాక్ కెమెరా.. 8ఎంపి సెల్ఫీ కెమెరా ఉన్నాయి. మీడియా టెక్ హీలిమో జీ50 ప్రాసెసర్‌ని వాడారు. 3జీబీ + 3జీబీ ఎక్స్‌టెండెడ్ ర్యామ్, 64జీబీ స్టోరేజ్ వినియోగదారులకు ల్యాగ్‌లెస్ అనుభూతిని అందిస్తాయి. డిటిఎస్ సపోర్ట్‌తో డ్యూయల్ స్పీకర్లు పనిచేస్తాయి. ఐపి54 రేటింగ్‌తో అన్ని రక్షణ కవచాల్నీ ఫోన్‌కి ఏర్పాటుచేశారు.


**డాల్బీ సౌండ్‌తో మ్యూజిక్ మస్తీ!**

ఇప్పుడు అందరి ఇళ్లలోనూ స్మార్ట్ టీవీలే కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో టీవీల నుంచి మంచి మ్యూజిక్ ఔట్‌పుట్ కోసం సౌండ్ బార్‌లను వెతికేస్తున్నారు. అలాంటి వారికి కాస్త తక్కువ ధరకే డాల్బీ సౌండ్ బార్‌ను ఈ-గేట్ వరల్డ్ అందిస్తున్నది. మోడల్ డాల్బీ సౌండ్ బార్‌ని అతి తక్కువ ధరకి అందుబాటులో ఉంచింది. సౌండ్ బార్ ఇప్పుడు ఫిప్‌కార్ట్‌లో 68% తగ్గింపుతో కేవలం 4,990కే దొరుకుతున్నది.300డబ్ల్యూ పవర్‌ఫుల్ సౌండ్ డాల్బై ఆడియో టెక్నాలజీ, 2.1 చానెల్ సెటప్‌తో పనిచేస్తుంది. ఆక్స్, యుఎస్‌బి,హెచ్‌డిఎంఐ, ఏఆర్‌సిఆప్టికల్, బ్లూటూత్ కనెక్టివిటీ లాంటి ఆప్షన్లతో ఇతర స్మార్ట్ డివైజ్‌లకూ ఈ సౌండ్ బార్‌ని కనెక్ట్ చేయొచ్చు. ఇక్యూ మోడ్స్, పవర్‌ఫుల్ సబ్‌వూఫర్ ఉండటంతో థియేటర్ లెవల్ సౌండ్ అనుభూతిని అందిస్తుంది.

# ఆటగాళ్లను రిటైర్డ్ ఔట్‌గా పంపడమేంటి?

## టీమిండియా మాజీ క్రికెటర్ కైఫ్ అసహనం

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆటగాళ్లను రిటైర్డ్ ఔట్‌గా బయటకు పంపించాడాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తప్పు బట్టాడు. ఇది ఏ మాత్రం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఇప్పటికే ఇద్దరు బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా బయటకు వచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్.. తమ బ్యాటర్ తిలక్ వర్మను రిటైర్డ్ ఔట్‌గా బయటకు రప్పించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 23 బంతుల్లో 25 పరుగులే చేసి తీవ్ర తడబడిన తిలక్ వర్మను.. ముంబై ఇండియన్స్ రిటైర్డ్ ఔట్‌గా బయటకు రప్పించింది. ఇది సరికాదని తీవ్ర విమర్శలు రాగా.. తలకు బంతి తగలడంతోనే అతన్ని బయటకు పంపించామని హార్దిక్ పాండ్యా వివరణ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్ తమ బ్యాటర్ అయిన డెవాన్ కాన్వే(69 నాటౌట్)ను బయటకు రప్పించింది. ఈ రెండు సందర్భాల్లో ఆ జట్లకు ఓటమే ఎదురైంది. తాజాగా ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన మహమ్మద్ కైఫ్.. అసహనంతో ఆయా జట్లు రిటైర్డ్ ఔట్ నిర్ణయాన్ని తీసుకుంటున్నాయని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో రాహుల్ తెవాటియా బ్యాటింగ్‌కు ఇలానే ఫ్రస్టేట్ అయి రిటైర్డ్ ఔట్‌గా బయటకు పంపిస్తే అతను 5 బంతుల్లో 5 సిక్స్‌లు కొట్టి మ్యాచ్ గెలిపించేవాడా? అని కైఫ్ ప్రశ్నించాడు.'అసహనంతో జట్లు రిటైర్డ్ ఆప్షన్ ఉపయోగించుకుంటున్నాయి. ఈ చిట్కా చాలా తక్కువ సందర్భాల్లో ఫలితం ఇస్తోంది. అతి తక్కువ మంది బ్యాటర్లు మాత్రమే తొలి బంతిని సిక్సర్‌గా తరలిస్తారు. చాలా సందర్భాల్లో క్రీజులో పోరాడుతున్న బ్యాటర్లే విజయాలను అందించారు. రాహుల్ తెవాటియా బ్యాటింగ్ గుర్తుందా? అతను ఆఖరి 5 బంతుల్లో 5 సిక్స్‌లు బాది తన జట్టును గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో తొలి 19 బంతుల్లో అతను 8 పరుగులు మాత్రమే చేశాడు.'అని కైఫ్ పేర్కొన్నాడు.ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు బ్యాటర్లు రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగారు. ఈ రూల్‌ను ఉపయోగించుకున్న తొలి బ్యాటర్‌గా రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఐపీఎల్ 2022 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన అతను రిటైర్డ్ ఔట్‌గా మైదానం వీడాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో అథర్వ టైడ్, సాయి సుదర్శన్ ఈ రూల్‌ను ఉపయోగించారు. తాజా సీజన్‌లో తిలక్ వర్మ, డెవాన్ కాన్వే రిటైర్డ్ ఔటయ్యారు. ఈ ఐదు సందర్భాల్లో ఈ రూల్‌ను ఉపయోగించిన జట్లకు రెండు సార్లు మాత్రమే విజయం దక్కింది.




## రషీద్ ఖాన్ నో లుక్ షాట్..

### యశస్వి జైస్వాల్ అద్భుతమైన క్యాచ్

ఐపీఎల్ 2025 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆల్‌రౌండర్ రషీద్ ఖాన్ తన వంతు పాత్ర పోషించాడు. 7వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రషీద్.. మొత్తంగా చివర్లో 4 బంతులు ఎదుర్కొని ఒక సిక్స్, ఒక ఫోర్‌తో 12 పరుగులు చేశాడు. ఆ రెండు బౌండరీలు అతడు రాయల్స్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే ఓవర్‌లో కొట్టడం గమనార్హం. కానీ అదే ఓవర్ 6వ బంతికి రషీద్ ఓ చిత్రవిచిత్రమైన షాట్ కొట్టేందుకు ప్రయత్నించి.. ఊహించని విధంగా అవుట్ అయ్యాడు. రషీద్ నో లుక్ షాట్ అతడికి బౌండరీ తెచ్చిపెడుతుందని అనుకుంటే.. యశ్వసి జైస్వాల్ అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 217 పరుగులు చేయగా.. టార్గెట్ చేధించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల భారీ తేడాతో విజయం సాధించడమే కాదు.. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని అందుకుని పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచింది.





## ఆసియా ఛాంపియన్‌షిప్ నుంచి సింధు ఔట్

### యమగుచి చేతిలో సింధు ఓటమి

2025 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్‌లో నెగ్గిన సింధుకు హోరాహోరీగా సాగిన రెండో రౌండ్‌లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్‌కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జపాన్‌కు చెందిన యమగుచితో సింధు గురువారం రెండో రౌండ్‌లో ఢీ కొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్‌లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్‌లో సింధు కమ్‌బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో సెట్‌ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. డూ ఆర్ డై సెట్‌లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హోరాహోరీగా సాగిన ఈ సెట్‌లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్ సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, గత నాలుగు టోర్నమెంట్‌ల్లో సింధు రెండో రౌండ్ దాటకపోవడం గమనార్హం.సింధు ఓటమితో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ కూడా రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టారు. జపాన్ సీడ్ కొడయ్ నరకొను ఎదుర్కొన్న ప్రియాన్షు 14-21, 17-21 వరుస సెట్లలో ఓడిపోయాడు. ఇక కుల్వంత్‌తో ఢీ కొట్టిన కిరణ్ 21-19 13-21 16-21 తేడాతో పరాజయం పాలయ్యాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ ధ్రువ్ కపిల- తానిషా క్రాస్టో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించారు. రెండో రౌండ్లో ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన యే హాంగ్ వీ- నికోల్ గొంజాలెస్ చాన్‌ను ఢీ కొట్టింది . ఈ రౌండ్‌లో భారత్ జోడీ 12-21 21-16 21-18తో నెగ్గి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.




## ప్లేఆఫ్స్ చేరడం కష్టమేనా?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ చాలా ఆసక్తిగా కొనసాగుతోంది. టోర్నమెంట్‌లో 22 మ్యాచ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పుడు ప్రతి మ్యాచ్ కూడా ప్లే ఆఫ్‌ను దృష్టిలో పెట్టుకొని జట్లు ఆడతాయి. దీంతో ప్లేఆఫ్స్ బెర్త్‌కు చేరడానికి జరిగే ఈ సమరం మరింత ఉత్కంఠగా మారనుంది. ఐదేసి సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి ప్లేఆఫ్స్ చేరేందుకు చెమట చిందించాల్సిందే. ప్రారంభ మ్యాచ్‌ల్లో వరుస ఓటములు ఆ జట్లను భారీగానే దెబ్బతీస్తున్నాయి. ప్లేఆఫ్‌కు వెళ్లే మార్గాలను మరింత క్లిష్టంగా మార్చేస్తున్నాయి. %ఖూా% 2025లో 22 మ్యాచ్‌లు ఇప్పటివరకు జరిగాయి. ముంబై ఇండియన్స్ ఆడిన 5 మ్యాచ్‌లలో నాలుగింటిలో ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుది అదే పరిస్థితి. ఇప్పుడు టాప్ 4లో ఉన్న 3 జట్లు ఒక్కసారి కూడా ట్రోఫీని గెలవలేకపోయిన జట్లే ఉన్నాయి. మొదటి స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్, రెండో స్థానంలో గుజరాత్ టైటాన్స్, మూడో స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, నాల్గో స్థానంలో పంజాబ్ కింగ్స్ ఉన్నాయి. టోర్నమెంట్‌లో ఆడుతున్న ప్రతి జట్టు 14 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తరువాత టాప్ 4లో ఉన్న జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. మిగిలిన జట్లు వచ్చే సీజన్ తమ లక్‌ను పరీక్షించుకోవాల్సి ఉంటుంది. అక్షర్ పటేల్ కెప్టెన్సీలోని ఢిల్లీ క్యాపిటల్స్ %ఖూా% 2025లో ఇప్పటివరకు ఆడిన ఏ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. సీజన్ 18లో అన్ని మ్యాచ్‌లు గెలిచిన ఏకైక జట్టుగా ఉంది. 3 మ్యాచ్‌లు ఆడి గెలిచిన డీసీ 6 పాయింట్లతోం1.257 రన్‌రేటు కలిగి ఉంది. ఇప్పుడు ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మరో 5 మ్యాచ్‌లు గెలిస్తే సరిపోతుంది. శుభ్మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్ 4 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లు గెలిచింది. ఈ జట్టుకి కూడా 6 పాయింట్లు ఉన్నాయి. దాని నెట్ రన్ రేట్ ం1.031గా ఉంది. ఈ జట్టు ప్లేఆఫ్స్‌లో చోటు కోసం ఆడబోయే 10 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాలి. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని %=జదీ% ఈ సీజన్‌లో దుమ్మురేపుతోంది. చాలా గట్టిపోటీ ఇస్తోంది. జట్టు బ్యాటింగ్, బౌలింగ్ ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో చాలా స్ట్రాంగ్‌గా ఉంది. నాలుగు మ్యాచ్‌లు ఆడిన ఈజట్టు కూడా మూడింటిలో



విజయం సాధించి ం1.015 నెట్ రన్ రేట్ తో మూడో స్థానంలో ఉంది. ఇంకా ఈ జట్టు పది మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. వాటిలో ఐదు గెలిస్తే ప్లేఆఫ్స్‌కు వెళ్తుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ కింగ్స్ కూడా 4 మ్యాచ్‌లలో మూడింటిని గెలిచింది. ఈ జట్టు బ్యాటర్లు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. ఇప్పుడు పంజాబ్ పాయింట్ల పట్టికలో నాల్గో స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్ తదుపరి 10 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాలి.రిషభ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ ఆడిన ఐదు మ్యాచ్‌లలో మూడింటిని గెలుచుకుంది. జట్టు పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది. అది ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాలి. అందులో 5 మ్యాచ్‌లు గెలవాలి.అజింక్యా రహానే కెప్టెన్సీలోని %ఖఖ=% మొదటి మ్యాచ్‌లోనే ఓడిపోయి టోర్నమెంట్‌ను ప్రారంభించింది. తర్వాత కాస్త కోలుకుంది. ఐదు మ్యాచ్‌లకు రెండు గెలిచి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఇంకా ఈ జట్టు 9 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో కనీసం 6 మ్యాచ్‌లు గెలవాలి, లేకపోతే ప్లే ఆఫ్‌కు వెళ్లడం చాలా కష్టం అవుతుంది. సంజూ శాంసన్ కెప్టెన్సీలోని రాజస్థాన్ రాయల్స్ మొదట ఆడిన 2 మ్యాచ్‌లు ఓడింది. కానీ ఆ తరువాత జరిగిన 2 మ్యాచ్‌లు గెలుచుకుంది. రాజస్థాన్ ప్లేఆఫ్స్‌కు చేరడానికి తదుపరి 10 మ్యాచ్‌లలో కనీసం 6 మ్యాచ్‌లు గెలవాలి.హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలోని ముంబై ఇండియన్స్ గత సంవత్సరం కూడా బాగా ఆడలేదు. ఈ సీజన్ లో కూడా జట్టు అంతగా ఆకట్టుకునే ఆటతీరు కనబర్చడం లేదు. ముంబై 5 మ్యాచ్‌లు ఆడింది. కానీ ఒక మ్యాచ్ మాత్రమే గెలిచింది. ముంబై ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాలి. ఇందులో కనీసం 7 మ్యాచ్‌లు గెలిస్తే తప్ప ప్లేఆఫ్స్ రేసులో నిలబడే ఛాన్స్ లేదు. మరో రెండు మ్యాచ్‌లు ఓడిందంటే చాలా ప్లేఆఫ్స్ పోటీ నుంచి తప్పుకున్నట్టే. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలోని చెన్నై సూపర్ కింగ్స్ 5 లో ఒక మ్యాచ్ మాత్రమే గెలిచింది. అది పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. అది కూడా 9 మ్యాచ్‌లు ఆడాలి. కానీ ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకోవాలంటే కనీసం 7 మ్యాచ్ లు గెలవాలి.పాట్ కమిన్స్ కెప్టెన్సీలోని సన్ రైజర్స్ హైదరాబాద్ పరిస్థితి కూడా చెన్నై, ముంబై కంటే దారుణంగా ఉంది. ఆ జట్టు కూడా 5 లో 4 మ్యాచ్‌లు ఓడింది. నెట్ రన్ రేట్ ఆధారంగా జట్టు చివరి స్థానంలో ఉంది. హైదరాబాద్ కూడా తదుపరి 9 మ్యాచ్ లలో 7 మ్యాచ్ లు గెలవాలి. లేకపోతే జట్టు ప్లేఆఫ్స్ కు చేరే అవకాశం దాదాపుగా లేనట్టే.



## ఆకట్టుకున్న కుల్వంత్ ఖేజ్రోలియా

భారత క్రికెట్‌లో రాణించాలంటే చాలా కష్టపడాలి. చాలా మంది గొప్ప ఆటగాళ్లు ఐపీఎల్‌లో ఆడుతున్నారు. చాలా మంది అనుభవజ్ఞులు బెంచ్‌పై కూర్చోవాల్సి వస్తోంది. గుజరాత్ టైటాన్స్ విషయంలో కూడా అలాంటిదే కనిపించింది. జట్టులోని ఆటగాళ్లలో ఒకరైన కుల్వంత్ ఖేజ్రోలియాకు ప్రారంభ మ్యాచ్‌లలో అవకాశం రాలేదు కానీ ఛాన్స్ వచ్చినప్పుడు రియాన్ పరాగ్‌ను ఔట్ చేయడం ద్వారా మ్యాచ్ గమనాన్ని మార్చాడు. రియాన్ పరాగ్ తాను ఔట్ కాలేదని నమ్మినప్పటికీ.. అంపైర్ నిర్ణయం ఆ బౌలర్‌కు అనుకూలంగా వచ్చింది. రియాన్ పరాగ్ ను ఔట్ చేసిన ఈ ప్రమాదకరమైన బౌలర్ వెలుగులోకి వచ్చాడు. ఎడమ చేతి వాటం పేసర్ కుల్వంత్ ఖేజ్రోలియా మధ్యప్రదేశ్ తరపున దేశవాళీ క్రికెట్ లో ఆడుతున్నాడు. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో కుల్వంత్ ఖేజ్రోలియా డబుల్ హ్యాట్రిక్ సాధించాడు. ఖేజ్రోలియా 2024లో బరోడాపై 4 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో అలా చేసిన మూడో బౌలర్ అయ్యాడు. ఖేజ్రోలియా కంటే ముందు శంకర్ సైనీ, మహ్మద్ ముదస్సిర్ ఈ ఘనతను సాధించారు.

ఆ సమయంలో కుల్వంత్ ఖేజ్రోలియా శాశ్వత్ రావత్, మహేష్ పితియా, భార్గవ్ భట్, ఆకాష్ సింగ్‌ల వికెట్లు తీశాడు. శాశ్వత్ రావత్ క్లీన్ బౌల్డ్ అయిన వీడియో చాలా రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అయింది. కుల్వంత్ ఖేజ్రోలియా ఆట పరంగా అంత పేరును సంపాదించుకోలేకపోయాడు. ఖేజ్రోలియా 2018 నుంచి ఐపీఎల్ లో ఆడుతున్నాడు. కానీ ప్రతి సీజన్‌లో ఖేజ్రోలియాకు చాలా తక్కువ అవకాశాలు లభించాయి. 2018లో ఖేజ్రోలియా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడాడు. కుల్వంత్ ఖేజ్రోలియా 3 మ్యాచ్‌ల్లో 65 బంతుల్లో 107 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. 2019లో ఆర్సీబీ తరపున 2 మ్యాచ్ లు ఆడిన ఖేజ్రోలియా.. ఒక వికెట్ తీసుకున్నాడు. 2020, 2021, 2022 సంవత్సరాల్లో ఐపీఎల్ ఆడలేకపోయాడు. 2023లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఖేజ్రోలియాను జట్టులోకి తీసుకుంది. కేకేఆర్ తరపున 2 మ్యాచ్‌లు ఆడి ఒక వికెట్ తీసుకున్నాడు. ఈ సీజన్‌లో అంటే ఐపీఎల్ 2025లో కుల్వంత్ ఖేజ్రోలియాను గుజరాత్ టైటాన్స్ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ఖేజ్రోలియా రాజస్థాన్ రాయల్స్ తో తన తొలి మ్యాచ్ ఆడగలిగాడు. అతను 3 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చాడు. ఖేజ్రోలియా ఓ సీజన్ లో ముంబై ఇండియన్స్ జట్టులో కూడా భాగమయ్యాడు. రాజస్థాన్ లో జన్మించిన కుల్వంత్ ఖేజ్రోలియా ఎడమచేతి వాటం మీడియం పేస్ బౌలర్.

## విశ్వ క్రీడల్లో క్రికెట్..

### 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్ కు అనుమతి
### ఆరు జట్లు పాల్గొనే అవకాశం
### జట్ల ఎంపిక కోసం కసరత్తు ప్రారంభం

లాస్ ఏంజిలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే చివరి సారిగా 1900లో ఒలింపిక్స్ లో క్రికెట్ జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇన్నాళ్లకు అంటే, దాదాపు 128 ఏళ్ల తర్వాత ప్రతిష్టాత్మక లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు లభించింది. తాజాగా ఈ ఒలింపిక్స్ లో క్రికెట్ కు సంబంధించిన మరో కొత్త విషయాన్ని అధికారికంగా ప్రకటించారు ఒలింపిక్స్ నిర్వాహకులు. ఈ లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను %ు%20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు నిర్వాహకులు. మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో 6 జట్లు చొప్పున పాల్గొననున్నాయి. ఒక్కో జట్టు నుంచి 15 మంది చొప్పున మొత్తం 90మంది క్రికెటర్లకు అనుమతినిస్తూ ఐఓసీ నిర్ణయం తీసుకుంది. టీ20 ర్యాంకింగ్స్ లో ఉన్న టాప్-6 జట్లే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉందని తెలిసింది. అయితే అమెరికా హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న నేపథ్యంలో వారికి మాత్రం నేరుగా ప్రవేశం దక్కే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. దీని బట్టి, మిగతా ఐదు స్థానాలకు మాత్రం ర్యాంకింగ్స్ లో జట్టు పోటీ పడాలి. ప్రస్తుతం పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ టాప్ 5లో ఉన్నాయి. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, భారత్, దక్షిణాఫ్రికా జట్లు ముందున్నాయి. కానీ 2028 ఒలింపిక్స్ ఇంకా నాలుగేళ్లు సమయం ఉంది కాబట్టి, ఈ ర్యాంకింగ్స్‌లో మార్పులు జరగొచ్చు.ఒలింపిక్స్‌లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్లు ఆడితే, అది క్రికెట్ అభిమానులకు అసలైన మజానిస్తోందన్న సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, వారు టాప్ - 5లో చోటు సంపాదించుకోవడం కోసం గట్టిగానే పోటీ పడాల్సిన అవసరం ఉంటుంది. కాగా, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్ లో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. అయితే మనం పైన చెప్పుకున్న జట్ల ఎంపిక అనేది కేవలం అంచనా మాత్రమే. 2028 ఒలింపిక్స్ నిర్వహించే నాటికి %ు%20 ర్యాంకింగ్స్‌లో మార్పులు వస్తే జట్ల ఎంపికలో కూడా మళ్లీ మార్పులు రావచ్చు. కాబట్టి ఇవే ఫైనల్ అనేది స్పష్టం చేయలేము. దాదాపు 128 ఏళ్ల తర్వాత ఒలిపింక్స్‌లో మళ్లీ క్రికెట్‌ను నిర్వహించబోతున్నారు. 1900 ఒలింపిక్స్‌లో తొలిసారిగా క్రికెట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో బ్రిటన్, ఫ్రాన్స్ రెండు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. ఇందులో 158 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన బ్రిటన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, ఫ్రాన్స్ కాంస్యం అందుకుంది. ఆ తర్వాత కొన్ని అనివార్యకారణాలతో క్రికెట్‌ను ఒలింపిక్స్ పోటీల నుంచి తప్పించారు.



## మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికీ. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.



## అల్లు అర్జున్ - అట్లీ కాంబినేషన్

### హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు



కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజినెస్‌కి బాగా హెల్ప్ అవుతుందని సమంతని సెలక్ట్ చేశారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.



## వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

### యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ

రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.





## రెడీ అవుతోన్న రానానాయుడు వెబ సీరిస్ 2



వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు- అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

## కథాబలం లేకుండా కామెడీ చేయాలనుకున్నారు

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు- కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చిత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు-న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు.




ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు- 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు- జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. ప్రథమార్ధం పర్వాలేదనిపించినా, ద్వితీయార్ధంలో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756